# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

తెలంగాణ | సంపుటి : 2 | సంచిక : 275 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | శనివారం 27 డిసెంబర్ 2025




# ఆ దుష్ప్రచారాన్ని నమ్మొద్దు

## రైతుభరోసా పథకాన్ని నిలిపివేయట్లేదు

- 'తెలంగాణ రైతుభరోసా పథకం'
- రైతుభరోసా పథకం నిలిపేస్తున్నారంటూ సోషల్ మీడియాలో దుష్ప్రచారం!
- ఆ వార్తలను ఖండించిన తెలంగాణ ప్రభుత్వం
- అలాంటివి నమ్మొద్దంటూ ఎక్స్‌లో పోస్ట్ చేసిన తెలంగాణ ప్రభుత్వ ఫ్యాక్ట్‌చెక్ విభాగం
- నిజమైన లబ్ధిదారులకు మాత్రమే ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేవిధంగా చూసేందుకు క్షేత్రస్థాయి వెరిఫికేషన్ నిర్వహిస్తున్నట్లుగా వెల్లడి

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న రైతు భరోసా పథకాన్ని నిలిపివేస్తున్నారంటూ సోషల్ మీడియా వేదికగా జరుగుతోన్న ప్రచారాన్ని ప్రభుత్వం ఖండించింది. ఇందులో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేసింది. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న ఇలాంటి వార్తలు పూర్తిగా నిరాధారం, అవాస్తవం, దురుద్దేశంతో కూడినవేనని పేర్కొంటూ తెలంగాణ ప్రభుత్వానికి సంబంధించిన ఫ్యాక్ట్ చెక్ విభాగం సోషల్ మీడియా'ఎక్స్'లో పోస్టు పెట్టింది. ఆ పోస్టులో ఏముందంటే రైతు భరోసా కింద తెలంగాణలో దాదాపు 65 లక్షల మందికి పైగా అన్నదాతలు లబ్ధి పొందుతున్నారని, ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయడంలేదని ఫ్యాక్ట్ చెక్ విభాగం పేర్కొంది. ప్రస్తుతం సంబంధిత జిల్లా కమిటీలు నిజమైన లబ్ధిదారులకు మాత్రమే ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేవిధంగా చూసేందుకు క్షేత్రస్థాయి వెరిఫికేషన్ నిర్వహిస్తున్నట్లుగా వెల్లడించింది. అలాగే, ఆర్థిక శాఖ సైతం లబ్ధిదారులకు చెల్లింపులు చేసేం దుకు వారి జాబితాను సిద్ధం చేసి తిరిగి తనిఖీ కూడా నిర్వహిస్తోందని ఫ్యాక్ట్ చెక్ విభాగం పోస్టు చేసింది. రైతు భరోసా నిలిపివేస్తున్నారన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని పేర్కొంది. ఇది లబ్ధిదారులను తప్పుదోవ పట్టించేదిగా ఉందని ఎక్స్?లో చేసిన పోస్టులో తెలిపింది. ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ విభాగం తెలిపిన వివరాల ప్రకారం వాణిజ్య వినియోగంలో ఉన్న భూములకు సంబంధించి రైతు భరోసా పథకం ప్రయోజనాలు పొందుతున్న వారిని - మిగతా3లో



## గడువులోగా ప్రాపర్టీ వివరాలివ్వండి

- ఏఐఎస్ ఆఫీసర్లకు కేంద్రం వార్నింగ్
- ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ ఆఫీసర్లకు కేంద్రం హెచ్చరిక
- నిర్దేశిత గడువులోగా తమ ప్రాపర్టీ వివరాలను వెల్లడించాలి
- వివరాలు పొందుపరచడంలో జాప్యం జరిగితే ప్రమోషన్లు కోల్పోయే అవకాశం ఉన్నట్లు అధికారిక ప్రకటన

## యాక్టివ్ మోడ్‌లోకి మళ్లీ కేసీఆర్



- కీలక నేతలతో భేటీ అయిన కేసీఆర్
- వేడెక్కుతున్న తెలంగాణ రాజకీయం
- ఫామ్ హౌస్‌లో కేటీఆర్, హరీశ్ తదితరులతో కేసీఆర్ భేటీ
- అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ
- ఫోన్ ట్యాపింగ్ అంశంపై కూడా చర్చ జరిగినట్టు సమాచారం

## ఢిల్లీలో కాలుష్య సంక్షోభానికి వాళ్లే పరిష్కారం కనుగొంటారు

- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్
- 'ఢిల్లీని పీడిస్తున్న వాయు కాలుష్య సమస్యను నివారించడానికి స్వల్పకాలిక ఉపశమనం కలిగించే విధానాల కంటే.. దీర్ఘకాలిక పరిష్కారం కోసం చర్యలు అవసరం.
- ప్రజారోగ్యానికి పెద్ద సవాలుగా మారుతున్న ఈ వాయు కాలుష్య సమస్యకు నిపుణులు పరిష్కారం కనుగొంటారని నాకు నమ్మకం ఉంది'





## హెచ్-1బీ వీసా అంశంపై స్పందించిన భారత్

- వీసా అపాయింట్‌మెంట్‌ల షెడ్యూలింగ్ లేదా రీషెడ్యూలింగ్‌లో ఇబ్బందులు
- ఫిర్యాదులు అందినట్లు తెలిపిన రణధీర్ జైశ్వాల్
- భారత సంతతి వ్యక్తి మృతిపై కెనడా ప్రభుత్వానిదే బాధ్యత అన్న భారత్

## 28న గ్రామగ్రామాన కాంగ్రెస్ నిరసనలు

- ఇది వరకే ఈ పేరు తొలగింపుపై పలు జిల్లాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఈ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన నిర్వహించాలని యోచిస్తుంది
- ఈ పథకం గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన వారికి 125 రోజుల పాటు పనిని కల్పిస్తుంది
- అయితే ఈ పథకంలో మహాత్మాగాంధీ పేరును తొలగించడాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా తప్పుబడుతున్నాయి.

హైదరాబాద్

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడంపై కాంగ్రెస్ రాష్ట్రంలో నిరసనలు తీవ్రతరం చేస్తోంది. ఇది వరకే ఈ పేరు తొలగింపుపై పలు జిల్లాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఈ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన నిర్వహించాలని యోచిస్తుంది. ఈ నెల 28న ప్రతి గ్రామంలో గాంధీ చిత్రపటాలతో ఆందోళనలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు - మిగతా3లో





## వినియోగదారుల భద్రతే లక్ష్యం

- అగరుబత్తీలపై కేంద్రం కొత్త ప్రమాణాలు...
- అగరుబత్తీల తయారీలో కీలక మార్పులు
- బీఐఎస్ కొత్త ప్రమాణాలు విడుదల
- పలు హానికర రసాయనాలు, సువాసనల వాడకంపై నిషేధం
- నాణ్యమైన ఉత్పత్తులకు బీఐఎస్ స్టాండర్డ్ మార్క్
- భారత ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్‌లో పెరగనున్న ఆదరణ

# బీజేపీ ప్రత్యేక వ్యూహం!

- వచ్చే ఎన్నికల కోసం బీజేపీ పక్కా ప్లాన్ ప్రకారం ముందుకు సాగుతోంది
- రాష్ట్రంలో బీజేపీని బలపరిచేందుకు రంగంలోకి ఆర్ఆర్ఎస్
- ఆర్ఎస్ఎస్‌కు బీఎంఎస్ అనుబంధ సంస్థగా కొనసాగుతోంది
- నగర శివారులోని కన్హా శాంతి వనంలో విశ్వ సేవక్ సంఘ్ శిబిరం గత మూడు రోజులుగా కొనసాగుతోంది
- ఇక, బీజేపీ బలోపేతంలో భాగంగా ఇప్పటికే రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్ శాఖల పెంపు, కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి



తెలంగాణలో వచ్చే ఎన్నికల కోసం బీజేపీ పక్కా ప్లాన్ ప్రకారం ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో బీజేపీని బలపరిచేందుకు ఆర్ఆర్ఎస్ రంగంలోకి దిగింది. నేడు ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ హైదరాబాద్‌లో పర్యటించనున్నారు. మరోవైపు, గురువారం హైదరాబాద్‌లో బీఎంఎస్ (భారతీయ మజ్దూర్ సంఘ్) కార్యాలయాన్ని సర్ కార్యవాహ దత్తాత్రేయ హోసబలె ప్రారంభించారు. ఆర్ఎస్ఎస్‌కు బీఎంఎస్ అనుబంధ సంస్థగా కొనసాగుతోంది. కాగా, తెలంగాణలో ఆర్ఎస్ఎస్ ప్రముఖుల పర్యటనలు ఆసక్తి రేపుతున్నాయి. నగర శివారులోని కన్హా శాంతి వనంలో విశ్వ సేవక్ సంఘ్ శిబిరం గత మూడు రోజులుగా కొనసాగుతోంది. ఈ శిబిరం ముగింపు కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ చీఫ్ - మిగతా3లో




## ఎయిర్ ప్యూరిఫైయర్లపై జీఎస్టీ తగ్గింపు.. కేంద్రం స్పందన ఇదే

- ఎయిర్ ప్యూరిఫైయర్లపై 18 శాతం జీఎస్టీ కొనసాగిస్తుండటంపై ఢిల్లీ హైకోర్టు ఆగ్రహం
- జీఎస్టీ రేట్లను సరైన ప్రక్రియ తర్వాత జీఎస్టీ కౌన్సిల్ మాత్రమే నిర్ణయించగలదు
- అలాగే, ఈ పిటిషన్‌పై స్పందించడానికి రెండు రోజుల సమయం సరిపోదు

# ఎయిర్ ప్యూరిఫైయర్లపై జీఎస్టీ తగ్గింపు.. కేంద్రం స్పందన ఇదే..




**ఢిల్లీ:** దేశ రాజధాని నగరం ఢిల్లీ సహా చుట్టుపక్కల పలు ప్రాంతాల్లో వాయు కాలుష్యం తీవ్రంగా ఉన్న వేళ.. ఎయిర్ ప్యూరిఫైయర్లపై 18 శాతం జీఎస్టీ కొనసాగిస్తుండటంపై ఢిల్లీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో కేంద్రం తరఫున విచారణకు విచారణకు హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ (ఏఎస్‌జీ) వెంకటరమణ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎయిర్ ప్యూరిఫైయర్లపై దాఖలైన పిల్‌ను వ్యతిరేకించారు. దీనిపై వివరణాత్మక అఫిడవిట్ దాఖలుకు సమయం ఇవ్వాలని కోరారు. ఎయిర్ ప్యూరిఫైయర్లను వైద్య పరికరంగా పరిగణించి.. 5 శాతం జీఎస్టీ శ్లాబులోకి తీసుకొచ్చేలా ఆదేశాలివ్వాలని కోరుతూ ఢిల్లీ కోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైన విషయం తెలిసిందే. న్యాయవాది కపిల్ మదన్ దాఖలు చేసిన ఈ పిటిషనుపై కేంద్రానికి హైకోర్టు నోటీసు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కేంద్రం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ వెంకటరమణ శుక్రవారం వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా.. జీఎస్టీ రేట్లను సరైన ప్రక్రియ తర్వాత జీఎస్టీ కౌన్సిల్ మాత్రమే నిర్ణయించగలదు. అలాగే, ఈ పిటిషన్‌పై స్పందించడానికి రెండు రోజుల సమయం సరిపోదన్నారు.


ఈ విషయంపై వివరణాత్మక అఫిడవిట్ దాఖలు చేయడానికి పది రోజుల సమయం ఇవ్వాలని కోర్టును అభ్యర్థించారు. జీఎస్టీ తగ్గింపునకు ఒక ప్రక్రియ ఉందని, ఈ ప్రక్రియను అడ్డుకోలేమని కోర్టుకు తెలిపారు. జీఎస్టీ కౌన్సిల్ ఒక రాజ్యాంగబద్ధమైన సంస్థ అని, ఇది సమాఖ్య పన్ను అని వివరించారు. ఈ ప్రక్రియలో అన్ని రాష్ట్రాలు పాలుపంచుకుంటాయని, ఏదైనా విషయంపై ఓటింగ్ జరగాలంటే అది భౌతికంగా మాత్రమే సాధ్యమవుతుందన్నారు. పార్లమెంటరీ కమిటీ మాకు కొన్ని సిఫార్సులు చేసింది. వాటిని పరిగణనలోకి తీసుకుంటాము. ఇందులో రాజ్యాంగపరమైన అంశం ముడిపడి ఉందని చెప్పుకొచ్చారు. దీంతో, తదుపరి విచారణను జనవరి 9వ తేదీకి కోర్టు వాయిదా వేసింది.

**చనిపోతున్నా స్పందించరా?**

అంతకుముందు.. దేశ రాజధాని నగరం ఢిల్లీ సహా చుట్టుపక్కల పలు ప్రాంతాల్లో వాయు కాలుష్యం తీవ్రంగా ఉన్న వేళ.. ఎయిర్ ప్యూరిఫైయర్లపై 18 శాతం జీఎస్టీ కొనసాగిస్తుండటంపై హైకోర్టు బుధవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లోనూ గాలి శుద్ధి యంత్రాలపై జీఎస్టీ తగ్గించే అంశాన్ని ఎందుకు పరిశీలించడం లేదని కేంద్రాన్ని ప్రశ్నిస్తూ.. దీనిపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. జీఎస్టీ కౌన్సిలు తక్షణం సమావేశమై గాలిశుద్ధి యంత్రాలపై పన్ను తగ్గించడం లేదా పూర్తిగా రద్దు చేయడంపై ఓ నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. "మనం రోజుకు 21 వేల సార్లు శ్వాస తీసుకుంటాం. అలాంటప్పుడు గాలి కాలుష్యం వల్ల ఎంత నష్టం జరుగుతుందో ఓసారి లెక్కించండి" అని వ్యాఖ్యానించింది. పిటిషనుపై స్పందించేందుకు గడువు ఇవ్వాలన్న ప్రభుత్వ అభ్యర్థనపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. "వాయు కాలుష్యం ప్రాణాంతకంగా మారింది. వేల సంఖ్యలో ప్రజలు చనిపోయిన తర్వాత స్పందిస్తారా? ప్రతి పౌరుడికి స్వచ్ఛమైన గాలి అవసరం. అది అందించలేనప్పుడు కనీసం శుద్ధి యంత్రాలనైనా అందుబాటు ధరల్లో ఉంచాలి కదా! ఇలాంటి ఎయిర్ ఎమర్జెన్సీలో జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఏ) కింద తాత్కాలిక పన్ను మినహాయింపును తక్షణం ఎందుకు ఇవ్వకూడదు?" అని కేంద్రంపై ప్రశ్నలు కురిపించింది. ప్రజల ప్రాణాల కంటే పన్నులే ముఖ్యమా? అంటూ ప్రశ్నించింది.

# ఢిల్లీలో కాలుష్య సంక్షోభానికి వాళ్లే పరిష్కారం కనుగొంటారు





దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకూ పెరుగుతోంది. శుక్రవారం ఉదయం కూడా గాలి నాణ్యత సూచిక ప్రమాదకర స్థాయిలో నమోదైంది. అనేక ప్రాంతాల్లో ఏక్యూఐ లెవెల్స్ 400కిపైగా నమోదయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో రాజధాని నగరంలో తీవ్ర కాలుష్యంపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కాలుష్య సంక్షోభానికి పర్యావరణ నిపుణులు సమర్థవంతమైన పరిష్కారాన్ని కొనుగొంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఓ న్యూస్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ.. 'ఢిల్లీని పీడిస్తున్న వాయు కాలుష్య సమస్యను నివారించడానికి స్వల్పకాలిక ఉపశమనం కలిగించే విధానాల కంటే.. దీర్ఘకాలిక పరిష్కారం కోసం చర్యలు అవసరం. ప్రజారోగ్యానికి పెద్ద సవాలుగా మారుతున్న ఈ వాయు కాలుష్య సమస్యకు నిపుణులు పరిష్కారం కనుగొంటారని నాకు నమ్మకం ఉంది' అని అన్నారు. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకారం.. శుక్రవారం ఉదయం రాజధాని నగరంలో గాలి నాణ్యత గణనీయంగా క్షీణించింది. ఉదయం 8 గంటల ప్రాంతంలో నగరంలో ఓవరాల్ ఏక్యూఐ లెవెల్స్ 305గా నమోదైంది. అత్యధికంగా ఆనంద్ విహార్ ప్రాంతంలో గాలి నాణ్యత సూచిక 390గా నమోదైంది. బవానాలో 379, నరేలా ప్రాంతంలో 356, ఆర్కే పురంలో 320గా ఏక్యూఐ నమోదైంది. నగరంలోని మరికొన్ని ప్రాంతాల్లో గాలి నాణ్యత మెరుగ్గా నమోదైంది. చీ×ు ద్వారకలో 253, అరబిందో మార్గ్ (258), మందిర్ మార్గ్ (234), ×+× విమానాశ్రయం ు3 (239)గా గాలి నాణ్యత నమోదైంది.

# కేరళలో చరిత్ర సృష్టించిన బీజేపీ, తిరువనంతపురం మేయర్‌గా వీవీ రాజేశ్



**తిరువనంతపురం:** కేరళలో బీజేపీ చరిత్ర సృష్టించింది. తిరువనంతపురం మేయర్‌గా బీజేపీ నేత వీవీ రాజేశ్ ఇవాళ ప్రమాణ స్వీకారం చేశారు. మేయర్‌గా ఎన్నికైన తర్వాత రాజేశ్ మాట్లాడుతూ కలిసికట్టుగా ముందుకు వెళ్తామన్నారు. అన్ని 101 వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. ఓ అభివృద్ధి చెందిన నగరంగా తిరువనంతపురం మారుతుందన్నారు. ఇది చరిత్రాత్మక సందర్భం అని, ఇది కేరళ రాజకీయాల్లో మార్పు తెస్తుందని, తిరువనంతపురంలో జరిగిన మార్పు.. యావత్ రాష్ట్రాన్ని మార్చేస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు. కేరళలో బీజేపీ ప్రాబల్యం తక్కువే. బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న వీవీ రాజేశ్.. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కొడుంగనూరు వార్డు కౌన్సిలర్‌గా గెలిచారు. ఆ విక్టరీతో ఇప్పుడు ఆయన తిరువనంతపురం మేయర్‌గా మారారు. మరో ఆరు నెలల్లో కేరళలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాజేశ్‌కు కీలక బాధ్యతలు దక్కాయి. 2016లో నీమమ్ సీటు నుంచి బీజేపీ అభ్యర్థిగా రాజాగోపాల్ గెలిచారు. ఆ తర్వాత 2024లో త్రిసూరు నుంచి సురేశ్ గోపి విజయం సాధించారు. మేయర్ రేసులో రాజేశ్‌కు 51 ఓట్లు పడ్డాయి. తిరువనంతపురం మున్సిపాల్టీలో మొత్తం 100 మంది సభ్యులు ఉన్నారు. సీపీఎంకు చెందిన ఆర్పీ శివాజీకి 29, కాంగ్రెస్ అభ్యర్థి కేఎస్ శబరినాథన్‌కు 19 ఓట్లు పోలయ్యాయి. ఓ ఇండిపెండెంట్ అభ్యర్థి గైర్హాజరు అయ్యారు. రెండో స్వతంత్ర్య కౌన్సిలర్ పీ రాధాకృష్ణన్ ఓటు విజయంలో కీలకంగా మారింది. డిసెంబర్ 9వ తేదీన జరిగిన వార్డు ఎన్నికల్లో బీజేపీకి 50 సీట్లు దక్కాయి.

# విద్యార్థి పెన్ను దొంగిలించినట్లు ఆరోపణ.. వేధిస్తున్న స్కూల్ ప్రిన్సిపాల్, టీచర్లపై కేసు



**లక్నో:** ఒక విద్యార్థి పెన్ను దొంగిలించినట్లు స్కూల్ సిబ్బంది ఆరోపించారు. ఆ బాలుడ్ని వారు వేధిస్తుండటంతో అతడు భరించలేకపోయాడు. కుమారుడి ప్రవర్తనలో మార్పు గమనించిన తల్లిదండ్రులు ఆందోళన చెందారు. స్కూల్ వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. (ఝుతీుంంఅఅస్ర ాఁబఎవత్ ాాజవతీ ావఅ ఎష్త్రవత్) ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఈ సంఘటన జరిగింది. ఒక ప్రైవేట్ స్కూల్‌లో 8 ఏళ్ల బాలుడు రెండో తరగతి చదువుతున్నాడు. నవంబర్ 28న ఒక స్టూడెంట్ పెన్ను చోరీ అయ్యింది. అయితే ఆ బాలుడు దొంగిలించినట్లు స్కూల్ సిబ్బంది ఆరోపించారు. డిసెంబర్ 12న ప్రిన్సిపాల్ రూమ్‌కు అతడ్ని పిలిపించారు. పెన్ను దొంగిలించినట్లు ఆ విద్యార్థితో బలవంతంగా ఒప్పించి వీడియో రికార్డ్ చేశారు. చోరీ అయిన పెన్ను ధర చెల్లించాలని బాలుడి పేరెంట్స్‌ను ఒత్తిడి చేశారు. కాగా, పెన్ను చోరీ జరిగిన రోజున తమ కుమారుడు స్కూల్‌కు వెళ్లలేదని తల్లిదండ్రులు తెలిపారు. ఆ తప్పు చేసినట్లుగా బలవంతంగా ఒప్పించి రికార్డ్ చేశారని ఆరోపించారు. నాటి నుంచి స్కూల్ సిబ్బంది తమ కుమారుడ్ని వేధిస్తున్నారని విమర్శించారు. రాత్రివేళ నిద్ర లేచి ఏడుస్తున్నాడని, 'మేడం నేను పెన్ను తీయలేదు' అని కలవరిస్తున్నాడని తెలిపారు. బుక్స్‌తో పాటు గోడలపై 'హెల్ప్' అని రాయడాన్ని తాము గుర్తించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరోవైపు బాలుడి తల్లి ఫిర్యాదుపై పోలీసులు స్పందించారు. ఆ స్కూల్‌కు నోటీస్ జారీ చేశారు. అయితే పోలీస్ స్టేషన్‌కు హాజరుకాలేదని పోలీస్ అధికారి తెలిపారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 23న స్కూల్ డైరెక్టర్ దేవరాజ్ సింగ్ రాజవత్, ప్రిన్సిపాల్ అనుప్రీత్ రావల్, టీచర్లు సంగీతా మాలిక్, స్వతంత్ర అగ్నిహోత్రిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

## గడువులోగా ప్రాపర్టీ వివరాలివ్వండి



**న్యూఢిల్లీ:** ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ ఆఫీసర్లకు .. ఇవాళ కేంద్రం హెచ్చరిక చేసింది. నిర్దేశిత గడువులోగా తమ ప్రాపర్టీ వివరాలను వెల్లడించాలని, లేదంటే క్రమశిక్షణా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని కేంద్రం తన ఆదేశాల్లో తెలిపింది. వివరాలు పొందుపరచడంలో జాప్యం జరిగితే ప్రమోషన్లు కోల్పోయే అవకాశం ఉన్నట్లు అధికారిక ప్రకటనలో ప్రభుత్వం పేర్కొన్నది. వార్షిక స్థిరాస్తి వివరాలను వచ్చే ఏడాది జనవరి 31వ తేదీలోగా వెల్లడించాలని ఐఏఎస్ ఆఫీసర్లకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పే నిబంధనలు వర్తించాలంటే ఐపీఆర్ ఫైలింగ్ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం తన ఆదేశాల్లో తెలిపింది. పర్సనల్ అండ్ ట్రైనింగ్ శాఖ (డీఓపీటీ) .. జనవరి 2017 నుంచి ఐఏఎస్ ఆఫీసర్ల కోసం ఆన్‌లైన్ ఐపీఆర్ ఫైలింగ్‌కు అవకాశం కల్పించింది. స్పారో మాడ్యూల్‌లో ఆ ప్రక్రియ చేపట్టారు. అయితే జనవరి 31వ తేదీన ఆన్‌లైన్ మాడ్యూల్ ముగిసిపోతుందని, ఐఏఎస్‌లు అందరూ నిర్దేశిత గడువులోగా తమ ఐపీఆర్ ఫైల్ చేయాలని అన్ని రాష్ట్రాల సెక్రటరీలు, చీఫ్ సెక్రటరీలకు ఆదేశాలు జారీ చేశారు.

## వినియోగదారుల భద్రతే లక్ష్యం



దేశంలో అగరుబత్తీల (ధూప్ స్టిక్స్) నాణ్యత, భద్రతను పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వినియోగదారుల ఆరోగ్యం, పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని బ్యూరో అఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) కొత్త ప్రమాణాలను విడుదల చేసింది. 'జాతీయ వినియోగదారుల దినోత్సవం 2025' సందర్భంగా శుక్రవారం కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి "ఐఎస్ 19412:2025 – అగరుబత్తీల స్పెసిఫికేషన్" పేరుతో ఈ నూతన ప్రమాణాలను ఆవిష్కరించారు. ఈ కొత్త నిబంధనల ప్రకారం, అగరుబత్తీల తయారీలో పలు హానికరమైన పురుగుమందులు, సింథటిక్ సువాసనల వాడకాన్ని పూర్తిగా నిషేధించారు. అలత్రిన్, పెర్మెత్రిన్, సైపర్‌మె త్రిన్, డెల్టామెత్రిన్, ఫిప్రోనిల్ వంటి పురుగుమందులతో పాటు బెంజైల్ సైనైడ్, ఇథైల్ అక్రిలేట్ వంటి రసాయనాల వాడకంపై ఆంక్షలు విధించారు. వీటిలో చాలా రసాయ నాలు మానవ ఆరోగ్యం, గాలి నాణ్యతపై తీవ్ర ప్రభావం చూపుతాయని అంతర్జాతీ యంగా నిషేధంలో ఉన్నాయి. ప్రపంచంలోనే అగరుబత్తీల ఉత్పత్తి, ఎగుమతుల్లో భారత్ అగ్రస్థానంలో ఉంది. దేశంలో ఏటా రూ. 8,000 కోట్ల పరిశ్రమ ఉండగా, సుమారు 150 దేశాలకు రూ. 1,200 కోట్ల విలువైన ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది. ఈ రంగం గ్రామీణ ప్రాంతాల్లోని ఎందరో చేతివృత్తుల వారికి, మహిళలకు ఉపాధి కల్పిస్తోంది. కొత్త ప్రమాణాల ప్రకారం అగరుబత్తీలను యంత్ర నిర్మిత, చేతితో తయారు చేసినవి, సాంప్రదాయ మసాలా రకాలుగా వర్గీకరించారు. ముడిసరుకులు, మండే విధానం, సువాసన వంటి అంశాల్లో నాణ్యతను నిర్దేశించారు. ఈ ప్రమాణాలకు అనుగు ణంగా ఉన్న ఉత్పత్తులకు 'బీఐఎస్ స్టాండర్డ్ మార్క్' లభిస్తుంది. దీనివల్ల వినియోగదారులు నాణ్యమైన, సురక్షితమైన ఉత్పత్తులను సులభంగా గుర్తించవచ్చని ప్రభుత్వం తెలిపింది. ఈ నిర్ణయం వినియోగదారుల నమ్మకాన్ని పెంచడంతో పాటు, భారత అగరుబత్తీలకు అంతర్జాతీయ మార్కెట్‌లో మరింత ఆదరణ లభిస్తుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

## 'ఆపరేషన్ సిందూర్' సందర్భంగా సైనికులకు టీ, లస్సీ అందించిన బాలుడు.. దక్కిన బాల పురస్కార్ అవార్డు



**న్యూఢిల్లీ:** ఆపరేషన్ సిందూర్ సందర్భంగా పదేళ్ల బాలుడు తన వంతుగా సైనికులకు సేవలందించాడు. టీ, స్నాక్స్, పాలు, లస్సీ వంటివి వారికి అందజేశాడు. నాటి నుంచి ప్రశంసలు పొందిన ఆ బాలుడికి బాల పురస్కార్ అవార్డు దక్కింది. పంజాబ్ ఫిరోజ్‌పూర్ జిల్లాలోని సరిహద్దు ప్రాంతంలో నివసించే శ్రావణ్ సింగ్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్ ప్రదానం చేశారు. కాగా, బాల పురస్కార్ అవార్డు తనకు రావడం చాలా సంతోషంగా ఉన్నదని శ్రావణ్ సింగ్ తెలిపాడు. తనకు ఈ అవార్డు దక్కుతుందని ఎప్పుడూ ఊహించలేదని చెప్పాడు. ఆపరేషన్ సింధూర్ సందర్భంగా సైనికులకు చేసిన సేవల గురించి వివరించాడు. 'పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ ప్రారంభమైనప్పుడు సైనికులు మా గ్రామానికి వచ్చారు. వారికి సేవ చేయాలని నేను అనుకున్నా. నేను రోజూ వారి కోసం పాలు, టీ, మజ్జిగ, ఐస్ తీసుకెళ్లేవాడిని' అని మీడియాకు తెలిపాడు. మరోవైపు ఈ ఏడాది ఏప్రిల్‌లో జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులతో సహా 26 మందిని ఉగ్రవాదులు కాల్చి చంపారు. దీనికి ప్రతీకారంగా మే నెలలో భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పాకిస్థాన్‌లోని ఉగ్రవాదుల శిబిరాలను ధ్వంసం చేసింది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరుగడంతో పాకిస్థాన్ భారీ నష్టాన్ని చవిచూసింది. పాక్ కీలక ఎయిర్‌బేస్‌లు ధ్వంసం కావడంతో కాళ్లబేరానికి దిగి వచ్చింది. చివరకు కాల్పుల విరమణ ఒప్పందం చేసుకున్నది.

## హెచ్-1బీ వీసా అంశంపై స్పందించిన భారత్



అమెరికా హెచ్-1బీ వీసా అపాయింట్‌మెంట్‌ల షెడ్యూలింగ్ లేదా రీషెడ్యూలింగ్‌లో సమస్యలు ఎదురవుతున్నట్లు తమకు ఫిర్యాదులు అందాయని భారత విదేశాంగ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ తెలిపారు. ఈ విషయాన్ని తాము అమెరికా అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినట్లు ఆయన వెల్లడించారు. ఇది అమెరికా సార్వభౌమాధికార పరిధిలోని అంశమే అయినప్పటికీ, తమ ఆందోళనలను అమెరికాకు తెలియజేశామని ఆయన పేర్కొన్నారు. కెనడాలో గుండెపోటు కారణంగా భారత సంతతికి చెందిన వ్యక్తి ఇటీవల మరణించిన ఘటనపై కూడా భారత్ స్పందించింది. మృతుడు భారత సంతతికి చెందిన వ్యక్తి అయినప్పటికీ, అతనికి కెనడా పౌరసత్వం ఉందని స్పష్టం చేసింది. ఈ విషయంలో కెనడా ప్రభుత్వానిదే బాధ్యత అని పేర్కొంది. తీవ్ర ఛాతి నొప్పితో తన భర్తను ఆసుపత్రిలో చేర్పించినప్పటికీ, చికిత్స కోసం దాదాపు ఎనిమిది గంటలు వేచిచూడాల్సి వచ్చిందని, దీని కారణంగానే తన భర్త ప్రాణాలు కోల్పోయాడని మృతుడి భార్య ఆరోపించారు.

# సవాళ్లు, ప్రతి సవాళ్లు... ఇకపై ఫుల్ యాక్టీవ్‌గా పాలిటిక్స్

**మెదక్ :** ఇప్పటిదాక ఒక లెక్క. ఇక నుంచి మరో లెక్క. అడ్డగోలుగా మాట్లాడుతామ్. నోటికొచ్చినట్లు వాగుతామ్ అంటే కుదరదు. ప్రజాక్షేత్రంలోకి లాగుతాం. మీ సంగం తేంటో చూస్తామని..కాంగ్రెస్ సర్కార్‌కు వార్నింగ్ ఇచ్చారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. కాంగ్రెస్ సర్కార్‌కు కావాల్సిన టైమ్ ఇచ్చామని..ఇక పోరు బాటే అంటూ యుద్ధం ప్రకటించారు. దాదాపు రెండేళ్ల పాటు ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌కే పరిమితమైన గులాబీ బాస్ ఇకపై ఫుల్ యాక్టీవ్‌గా పాలిటిక్స్‌లో ఉంటానని చెప్పుకొచ్చారు.రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టేందుకు సంసిద్ధం అవుతున్నారు. ఇందులో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్ నగర్‌ను ఎంచుకున్నారు కేసీఆర్. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, కృష్ణా జలాలను ఏపీకి తరలించే కుట్ర జరుగుతోందని ఆరోపిస్తున్న కేసీఆర్.. ఆందోళనలు, సభలు, సమావేశాలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కాంగ్రెస్ పాలన తెలంగాణకు శాపంగా మారిందని కేసీఆర్ శాపనార్థాలు పెట్టడం, హస్తం పార్టీ సర్కార్ అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపించి ఇకపై ప్రజల్లోకి వెళ్తామని యుద్ధం ప్రకటించడంతో రాజకీయం వేడెక్కింది. రెండేళ్లుగా స్తబ్ధుగా ఉన్న బీఆర్ఎస్ క్యాడర్‌లో కేసీఆర్ రాక ఉత్సాహాన్ని నింపింది. ఇక పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఆశించిన దాని కంటే మెరుగైన ఫలితాలు రావడంతో..ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో ఇంకా సత్తా చాటొచ్చన్న నమ్మకం పెరిగింది.కేసీఆర్ చేసిన కామెంట్స్ అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం మధ్య డైలాగ్‌వార్‌కు దారితీశాయి. బీఆర్ఎస్, కేసీఆర్ చరిత్ర ఇక ముగిసిన కథే అంటున్నారు సీఎం రేవంత్. తాను రాజకీయాల్లో ఉన్నంతకాలం కేసీఆర్ కుటుంబం అధికారంలోకి రాదని, రానివ్వబోనని కొడంగల్ సాక్షిగా శపథం చేశారు. 2029 ఎన్నికల్లో 119 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగితే 80 సీట్లు, 153 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగితే 100కుపైగా సీట్లు గెలుచుకుంటాం..ఇది తన సవాల్ రాసిపెట్టుకోండి అంటూ గర్జించారు రేవంత్.అందుకు అనుగుణంగానే కేసీఆర్‌తో పాటు గులాబీ పార్టీ నేతల దూకుడుకు బ్రేకులు వేసేలా పథకం రచిస్తున్నారన్న చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్ పాలనలో




స్కామ్‌లు జరిగాయంటూ కేసులు, విచారణలను స్పీడప్ చేస్తోంది కాంగ్రెస్ సర్కార్. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సిట్ ఆఫీసర్లు కేసీఆర్ సహా కేటీఆర్, హరీశ్‌రావులకు నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. రెండేళ్ల తర్వాత జనంలోకి వచ్చేందుకు రెడీ అవుతున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఇది ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందన్న టాక్ వినిపిస్తోంది.కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించిన కేసీఆర్‌కు.. సీఎం రేవంత్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ కేసుతో బ్రేకులు వేయబోతున్నారన్న చర్చ సాగుతోంది. అంతే కాకుండా ఈ నెల 29 నుంచి ప్రారంభవుతున్న అసెంబ్లీ సమావేశాల్లో నదీజలాలు, ప్రాజెక్టుల అంశం ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది. కృష్ణా జలాలపై బీఆర్ఎస్ ప్రభుత్వం ఏపీతో కుదుర్చుకున్న ఒప్పందం తెలంగాణకు శాపంగా మారిందని చెప్పేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్, ఫార్ములా ఈ కారు రేస్ వంటి అంశాలను సభలో ప్రస్తావనకు తెచ్చేందుకు రేవంత్ సర్కార్ ప్లాన్ చేస్తోందట.కేసీఆర్‌కు నోటీసులు కొత్త కాదని, కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగిపోవడంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు హాజరై డీటేయిల్డ్‌గా సమాధానం ఇచ్చిన విషయాన్ని మర్చిపోవద్దంటున్నారు బీఆర్ఎస్ నేతలు. ఒకవేళ ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇస్తే ఆయన విచారణకు హాజరవుతారా లేదా అన్న అంశంపై ఇంకా స్పష్టత లేదంటున్నాయి పార్టీ వర్గాలు. ఫార్ములా ఈ కారు రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రెండుసార్లు ఏసీబీ విచారణకు హాజరయ్యారు.కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి ఇవ్వడంతో అరెస్ట్ తప్పదన్న ప్రచారం జరుగుతోంది. ఇదంతా రాజకీయ కక్ష సాధింపు చర్య అన్నది కారు పార్టీ నేతల వాదన. కేసులు విచారణలు తమను చికాకు పెడుతున్నాయన్న అసహనం బీఆర్ఎస్ వర్గాల్లో కనిపిస్తోంది. కొత్త సంవత్సరంలో ప్రజల్లోకి వెళ్లాలనుకున్న గులాబీ దళపతి కేసీఆర్ దూకుడుకు..బ్రేకులు వేసేందుకు రేవంత్ పక్కా స్కెచ్ రెడీ చేశారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. రేవంత్ గేమ్‌కు కేసీఆర్ దగ్గరున్న ప్లాన్ ఏంటో చూడాలి మరి.

# సెలవుల్లో ఉద్యోగులు... ఆఫీసుల ముందు ప్రజలు

**వరంగల్ :** పండుగొచ్చిందంటే చాలు.. రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు ఖాళీగా కనిపిస్తున్నాయి. పండుగకు ముందు, తర్వాత రోజు అధికారులు, సిబ్బంది సెలవు పెట్టి వెళ్తున్నారు. పండుగ సెలవు ఒక్కరోజే ఉన్నప్పటికీ, ఆఫీసులు మాత్రం రెండు, మూడు రోజుల పాటు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. సెక్రటేరియెట్ మొదలుకుని మండల ఆఫీసుల దాకా ఇదే పరిస్థితి నెలకొన్నది. పండుగ మూడ్‌లో ఉన్నతాధికారులు సైతం పట్టించుకోకపోవడంతో కిందిస్థాయి సిబ్బంది తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. దీంతో సమస్యలు చెప్పుకునేందుకు వచ్చే ప్రజలు అధికారుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తున్నది. సెక్రటేరియెట్‌లో ఫ్లోర్‌కు ఒక సెక్రటరీ అన్నట్టుగా ఐదుగురు కంటే ఎక్కువ మంది కనిపించలేదు. సీఎం రేవంత్ రెడ్డి ఐఏఎస్ అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి.. విధుల్లో అలసత్వం వహించవద్దని, ప్రజలకు అందుబాటులో ఉండాలని హెచ్చరించారు. కానీ మరుసటి రోజే చాలామంది ఉన్నతాధికారులు విధులకు డుమ్మా కొట్టారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీలు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, సెక్రటరీలు వంటి అధికారులే తమ చాంబర్లలో కనిపించలేదు. మధ్యాహ్నం 3 గంటలకు సెక్రటేరియెట్‌లో ఐదుగురు సెక్రటరీలు మాత్రమే అందుబాటులో ఉన్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇక చీఫ్ మినిస్టర్ ఆఫీసు (సీఎంవో)లోనూ ఇదే తీరు కనిపిస్తున్నది. అక్కడ ఉండే కీలకమైన కార్యదర్శులు ఆఫీసుకు ఎప్పుడు వస్తారో? ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి నెలకొంది. సీఎంతో బ్రీఫింగ్ ఉన్న సమయంలో వాళ్లు ఎలాగూ ప్రజలకు అందుబాటులో ఉండరు. కానీ మిగతా సమయాల్లో, సీఎం జిల్లాల పర్యటనకు వెళ్లిన టైమ్‌లోనూ వాళ్లు చాంబర్లలో ఉంటలేరు. ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, ఓఎస్డీ శ్రీనివాసులు మినహా మిగతా సెక్రటరీలు ఉన్నారా?లేరా? అన్నది తెలియడం లేదు. అసలు వీరు ఎవరిని కలుస్తున్నారు? ఎక్కడ ఉంటున్నారు? అన్నది అంతుచిక్కడం లేదు. ఐఏఎస్ అధికారులే ఉంటలేరని సాకుగా చూపిస్తూ అదనపు సెక్రటరీలు, జాయింట్ సెక్రటరీలు, అసిస్టెంట్ సెక్రటరీల నుంచి మొదలుకొని సెక్షన్



ఆఫీసర్లు, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ల వరకు అందరూ ఇదే బాటలో పయనిస్తున్నారు. సెక్రటేరియెట్ లెక్కనే జిల్లా, మండల కార్యాలయాల్లోనూ పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా వ్యవసాయం, రెవెన్యూ, పంచాయతీ రాజ్ వంటి కీలక శాఖల అధికారులు ఉదయం 11 గంటలు దాటినా కార్యాలయాలకు రావడం లేదు. వచ్చినా కాసేపటికే మీటింగ్ ఉందంటూ బయటకు వెళ్లిపోతున్నారు. సామాన్య ప్రజలు ఎక్కువగా వెళ్లేది మండల కార్యాలయాలకే. కానీ అక్కడ పరిస్థితి అధ్వానంగా తయారైంది. ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీసుల్లో సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పండుగ వచ్చిందంటే చాలు.. ఈ కార్యాలయాల్లో సగం మంది సిబ్బంది సెలవు పెట్టకుండానే డుమ్మా కొడుతున్నారు. దీంతో కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం, భూసమస్యల పరిష్కారం, ఇతరత్రా పనుల మీద వచ్చే జిల్లా, మండల కేంద్రాలకు వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సాధారణ పనిదినాల్లో సైతం అధికారులు, ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదు. ఉదయం 10:30 గంటలకు కార్యాలయాల్లో ఉండాల్సిన సిబ్బంది.. మధ్యాహ్నం 12 గంటల వరకు కూడా రావడం లేదు. తీరా 12 గంటలకు ఆఫీసులకు చేరుకున్నా, గంట సేపు కూడా పని చేయకుండానే లంచ్ బ్రేక్ పేరుతో బయటకు వెళ్లిపోతున్నారు. తిరిగి సీట్లలోకి వచ్చేసరికి మధ్యాహ్నం 3 గంటలు దాటుతోంది. మళ్లీ సాయంత్రం 4 గంటలు అయిందంటే చాలు, బ్యాగులు సర్దుకుని ఇళ్లకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఇక ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెండో శనివారం మాత్రమే సెలవు. కానీ వారాంతం వచ్చిందంటే చాలు యంత్రాంగం మొత్తం రిలాక్స్ మూడ్‌లోకి వెళ్లిపోతున్నారు. శుక్రవారం సాయంత్రం నుంచే సొంత పనుల మీద, ఊర్ల ప్రయాణాల మీద దృష్టి సారించే అధికారులు.. శనివారం కార్యాలయాల్లో సంతకం పెట్టి వెళ్లిపోతున్నారు. మధ్యాహ్నం తర్వాత ఏ ప్రభుత్వ ఆఫీసులో చూసినా పట్టుమని పదిమంది ఉద్యోగులు కూడా కనిపించని దుస్థితి నెలకొంది.

## తెలంగాణపై బీజేపీ ప్రత్యేక వ్యూహం!

-మొదటిపేజీ తరువాయి

మోహన్ భగవత్ హాజరుకానున్నారు. అయితే, తెలంగాణపై ఆర్ఎస్ఎస్, బీజేపీ ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ప్రముఖుల పర్యటనలు ఉన్నాయనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇక, బీజేపీ బలోపేతంలో భాగంగా ఇప్పటికే రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్ శాఖల పెంపు, కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి. 2025లో 392 కొత్త శాఖలను ఆర్ఎస్ఎస్ ఏర్పాటు చేసింది. ఇప్పటి వరకు 3800 శాఖలు ఉండగా.. 2026 నాటికి 4000 శాఖల ఏర్పాటును లక్ష్యంగా పెట్టుకున్నట్టు సమాచారం. మరోవైపు.. 'భాగ్యనగర్' వంటి పేర్లతో సాంస్కృతిక పునరుద్ధరణకు ప్రయత్నిస్తోంది. ఇది రాష్ట్ర రాజకీయాల్లో, సామాజిక రంగంలో ఒక ముఖ్యమైన అంశంగా మారనుందని విశ్లేషకులు చెబుతున్నారు.

**బీఎంఎస్ ప్రారంభం..**

సర్ కార్యవాహ దత్తాత్రేయ హోసబలె గురువారం హైదరాబాద్‌లో బీఎంఎస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఎంఎస్‌ను ప్రపంచంలోనే అతిపెద్ద కార్మిక సంఘంగా అభివర్ణించారు. ఇక, ఆర్ఎస్ఎస్‌తో అనుబంధంగా కార్మిక రంగంలో ప్రత్యేక శక్తిగా బీఎంఎస్ ఎదుగుతోంది. బీఎంఎస్.. కార్మికుల హక్కులు, జాతీయ ప్రయోజనం, స్వదేశీ ఆర్థిక వ్యవస్థకు మద్దతుగా ఉంటుంది. ఇది కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తుంది. కార్మికులకు అవగాహన కార్యక్రమాలు, శిక్షణా శిబిరాలను కూడా ఏర్పాటు చేస్తోంది. కార్మికుల వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రతపై ఫోకస్ చేస్తుంది. అలాగే, స్వదేశీ ఉత్పత్తులకు మద్దతుగా స్వదేశీ జాగరణ కార్యక్రమాలు చేపట్టింది. ఆర్ఎస్ఎస్ మద్దతుతో బీఎంఎస్‌కు రాజకీయ, సామాజిక స్థాయిలో విస్తృత ప్రభావం ఉంది. దీంతో, తెలంగాణ కార్మిక సంఘాల విషయంలో బీఎంఎస్ కొత్త ప్రభావం చూపించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో తెలంగాణలో బీజేపీ బలోపేతంగా దిశగా ఇవన్నీ కార్యక్రమాలు జరుగుతున్నట్టు పొలిటికల్ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

## 28న గ్రామగ్రామాన కాంగ్రెస్ నిరసనలు

-మొదటిపేజీ తరువాయి

ఆదేశాలు జారీ చేసింది. ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో "వీబీ-జీ-రామ్ జీ" 2025 అనే నూతన బిల్లును కేంద్రప్రభుత్వం తీసుకవచ్చింది. అయితే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 2006 ఫిబ్రవరి 2న అమలులోకి వచ్చింది. ఈ పథకం కింద గ్రామంలో దారిద్ర రేఖ దిగువ గల ప్రతి కుటుంబానికి తప్పనిసరిగా 100 రోజుల పని ఇచ్చేలా చట్టం చేయబడింది. 2009లో ఈ పథకానికి మహాత్మా గాంధీ పేరు జోడించబడింది. ప్రస్తుతం ఈ పథకం స్థానంలో కేంద్రం 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్' వీబీ-జీ-రామ్ జీ బిల్లుకు ఆమోదం తెలిపింది. ఈ పథకం గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన వారికి 125 రోజుల పాటు పనిని కల్పిస్తుంది. అయితే ఈ పథకంలో మహాత్మాగాంధీ పేరును తొలగించడాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా తప్పుబడుతున్నాయి. గాంధీ పేరును తొలగించడం అంటే ఆయనను అవమానపరచడమేనని ఆందోళన చేస్తున్నాయి.

## యాక్టివ్ మోడ్‌లోకి మళ్లీ కేసీఆర్

తెలంగాణలో రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ యాక్టివ్ మోడ్‌లోకి వెళ్లారు. వరుస సమావేశాలు, నేతలతో మంతనాలు, వ్యూహాత్మక నిర్ణయాలతో ఆయన రాజకీయాల్లో దూకుడు పెంచుతున్నారు. ముఖ్యంగా శాసనసభ సమావేశాలు సమీపిస్తున్న వేళ, పార్టీని మళ్లీ పోరాటానికి సిద్ధం చేసే దిశగా కేసీఆర్ అడుగులు వేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ ఈరోజు కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావుతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలకు చెందిన ముఖ్య నేతలు పాల్గొన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో పార్టీ తరఫున అనుసరించాల్సిన వ్యూహం, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై ఎలా ఎదురుదాడి చేయాలన్న అంశాలపై కేసీఆర్ స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. అలాగే రానున్న రోజుల్లో నిర్వహించాల్సిన బహిరంగ సభలు, నియోజకవర్గ స్థాయి కార్యక్రమాల తేదీలపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. పార్టీ శ్రేణులు ప్రజల్లోకి మరింత బలంగా వెళ్లాలని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని కేసీఆర్ నేతలకు సూచించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, ఇదే సమయంలో మరో కీలక పరిణామం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌కు నోటీసులు జారీ చేయాలన్న దిశగా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ కేసును తుది దశకు తీసుకెళ్లాలంటే కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీశ్ రావును కూడా విచారించాల్సిన అవసరం ఉందని సిట్ భావిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే కేసీఆర్, హరీశ్ రావులకు త్వరలో సమన్లు జారీ చేసి విచారణ చేపట్టాలని సిట్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే శాసనసభ సమావేశాల సమయంలో రాజకీయ ఉద్రిక్తతలు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో, సమావేశాలు ముగిసిన తర్వాత నోటీసులు ఇవ్వాలని నిర్ణయించినట్లు టాక్ నడుస్తోంది. ఈ మొత్తం పరిణామాల మధ్య కేసీఆర్ రాజకీయంగా వేగం పెంచడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఒకవైపు ప్రభుత్వంపై దాడికి సిద్ధమవుతూ, మరోవైపు న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొనే వ్యూహంతో ఆయన ముందుకు సాగుతున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయాలు మరింత ఆసక్తికరంగా మారనున్నాయన్న సంకేతాలు ఇప్పటికే కనిపిస్తున్నాయి.

## ఆ దుష్ప్రచారాన్ని నమ్మొద్దు

-మొదటిపేజీ తరువాయి



ఆ జాబితా నుంచి తొలగించేందుకు ప్రొఫెసర్? జయశంకర్ తెలంగాణ వ్యవసాయ వర్సిటీ జర్మన్ టెక్నాలజీ సాయంతో 'శాటిలైట్ మ్యాపింగ్?'ను' నిర్వహిస్తోంది. 2024లో చేపట్టిన ఒక గ్రౌండ్ సర్వే ప్రకారం దాదాపు నాలుగు లక్షల ఎకరాల భూమి ముఖ్యంగా హైదరాబాద్ నగరం చుట్టుపక్కల, ఓఆర్ఆర్(ఔటర్ రింగు రోడ్డు), ఆర్ఆర్ఆర్ పరిధిలో వాణిజ్య వినియోగంలో ఉంది. ఈ మ్యాపింగ్ ప్రక్రియ ద్వారా ప్రతి లబ్ధిదారుడి వద్ద ఎంత భూమి సాగు విస్తీర్ణంలో ఉందనేది నిర్ధారించొచ్చు. "తెలంగాణ రాష్ట్రంలో రైతు భరోసా పథకాన్ని నిలిపివేస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదు. ఆ వార్త పూర్తిగా అవాస్తవం, నిరాధారమైనది, దురుద్దేశపూర్వకంగా దీనిని ప్రచారం చేశారు"- తెలంగాణ ప్రభుత్వ ఫ్యాక్ట్?చెక్ విభాగం ట్వీట్

**అర్హులైన వారందరికీ రైతుభరోసా**

రైతు భరోసా ప్రయోజనం పొందుతున్న భూమి రియల్ ఎస్టేట్ వెంచరా? కొండా, రోడ్డా, ఫాంహౌసా అనే విషయాన్ని ధ్రువీకరించేందుకు కూడా ఈ శాటిలైట్? మ్యాపింగ్ ఉపయోగపడుతుంది. మ్యాపింగ్ ప్రక్రియ అనేది ఫీల్డ్ డేటాను రికార్డులతో ధ్రువీకరించేందుకు మాత్రమే. రైతు భరోసా పథకం కింద గతేడాది దాదాపు రూ.8,500 కోట్ల నుంచి రూ.9వేల కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశాం. ఈ పథకం విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి షరతులను విధించలేదు. రైతులు రబీ/ఖరీఫ్ కాలాల్లో ఆయా పంటలు పండించవచ్చు. అలాంటి వారు కూడా ఈ రైతుభరోసాకు అర్హులే. ఒక సీజన్‌లో ఒకే పంట పండించిన రైతులకు కూడా ఆర్థిక సహాయం అందిస్తున్నాం. అర్హులైన వారికి రెండు సీజన్లకు ఎకరానికి రూ.12 వేలు చొప్పున అందుతుంది.

**అభ్యంతరాలుంటే ఇలా చేయండి**

ఒకవేళ జాబితా నుంచి పేర్లు తొలగించినా, అభ్యంతరాలు ఏమైనా ఉన్నా వివరణ కోసం రైతులు జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి రెవెన్యూ(డీఆర్వో) అధికారులను సంప్రదించవచ్చు. గతేడాది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం 90 రోజుల వ్యవధిలో పూర్తి చేయాల్సిన రైతు భరోసా నగదు పంపిణీ కార్యక్రమాన్ని కేవలం 9 రోజుల్లోనే పూర్తి చేసి రికార్డు సృష్టించింది. నిజమైన లబ్దిదారులకు నష్టం జరగకుండా ఉండేవిధంగా చూడాలని సీఎం ఆదేశించారు. ప్రజలు ఎవరూ రైతు భరోసాపై దుష్ప్రచారాలు, అసత్య వార్తలను నమ్మొద్దని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. అర్హులైన వారందరికీ రైతుభరోసా అందుతుందని స్పష్టం చేసింది.

# సంపాదకీయం

## మహిళా సర్పంచులారా

# మీ రాజ్యం మీ చేతుల్లోనే...!

దేశాభివృద్ధిలో గ్రామాల పాత్ర ఎంతో ముఖ్యమైనది. అలాంటి గ్రామాల అభివృద్ధికి నాయకత్వం వహిస్తున్న మహిళా సర్పంచులు నేడు ఒక శక్తివంతమైన మార్పుకు ప్రతీకలుగా నిలుస్తున్నారు. ఒకప్పుడు ఇంటి నాలుగు గోడలకే పరిమితమైన మహిళ, నేడు గ్రామ పరిపాలనను సమర్థంగా నిర్వహిస్తూ తన సామర్థ్యాన్ని నిరూపిస్తోంది. మహిళా సర్పంచులు గ్రామ సమస్యలను లోతుగా అర్థం చేసుకునే సున్నితత్వం కలిగి ఉంటారు. తాగునీరు, పారిశుధ్యం, ఆరోగ్యం, విద్య, మహిళా-శిశు సంక్షేమం వంటి అంశాలపై వారు ప్రత్యేక శ్రద్ధ చూపుతారు. అనేక మంది మహిళలు విద్యావంతులు, సామర్థ్యవంతులు అయినా... భర్తలు వారిని వంటింటికి పరిమితం చేసి, సంతకాలు మాత్రమే చేయిస్తున్నారు. సమావేశాల్లో భర్తలే మాట్లాడతారు, నిర్ణయాలు తీసుకుంటారు. పార్టీలు, ఎమ్మెల్యేలు, అధికారులు కూడా భర్తలతోనే డీల్ చేస్తున్నారు. ఇది రాజ్యాంగ సవరణ ఆశయాన్ని దెబ్బతీస్తోంది. స్వచ్ఛమైన గ్రామాలు, పచ్చని పరిసరాలు, పాఠశాలల అభివృద్ధి వంటి కార్యక్రమాలలో మహిళా సర్పంచుల పాత్ర ప్రశంసనీయం. మహిళా సర్పంచ్‌లారా... మీ రాజ్యం మీ చేతుల్లోనే ఉండాలి. ఇది మీ హక్కు, మీ బాధ్యత. ఈ అవకాశాన్ని వృథా చేయకండి. మీరు స్వతంత్రంగా నడిస్తేనే గ్రామాలు నిజంగా మారతాయి! తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసిపోయాయి. డిసెంబర్ 22న సర్పంచ్లు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. మొత్తం 12,728 సర్పంచ్ స్థానాల్లో సగం కంటే ఎక్కువ మహిళలు గెలిచారు. ఇది 73వ రాజ్యాంగ సవరణ (ఆర్టికల్ 243డి) ప్రకారం 33% రిజర్వేషన్లను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే 50%కి పెంచిన ఫలితం. తెలంగాణలో మహిళా సర్పంచ్లు 6,500కు పైగా ఉన్నారు, వార్డు సభ్యుల్లో కూడా సగం మహిళలే. ఇది జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు అధికారం అందించిన విప్లవాత్మక అడుగు. కానీ సమస్య ఇక్కడే మొదలవుతోంది అనేక చోట్ల మహిళా సర్పంచ్లు కేవలం 'పేరు మీద' మాత్రమే ఉంటున్నారు. వారి భర్తలు, కుటుంబ సభ్యులు అధికారం చేపట్టేస్తున్నారు. ఫలానా ఊరు సర్పంచ్ ఎవరు అంటే ఆమె పేరు కాకుండా భర్త పేరే చెబుతారు. గ్రామ పంచాయతీ కార్యాలయాలు, మండల పరిషత్ సమావేశాలు అంతా భర్తలే నడుపుతున్నారు. ఈ 'ప్రాక్సీ' సమస్య నామినేషన్ నుంచే మొదలవుతుంది. అభ్యర్థి పేరు పక్కన భర్త పేరు, ఫోటోలు, వాట్సాప్ నెంబర్-అంతా ఆయనదే. ఫ్లెక్సీలు, ప్రచారం కూడా ఇద్దరిదే. మహిళా రిజర్వేషన్ అంటే భర్తకు అధికారం ఇచ్చే మార్గమా? ఇది రాజ్యాంగ సవరణ ఆశయాన్ని ఎగతాళి చేస్తున్న దుర్మార్గం. మహిళా రిజర్వేషన్ అంటే భర్తకు అధికారం ఇచ్చే టికెట్ కాదు. అది మహిళల అధికారం కోసం ఉన్నది. ప్రాక్సీ నిషేధం లేదు కాబట్టి నేరుగా జైలు లేదా ఫైన్ లేదు. మహిళా సర్పంచ్ స్వతంత్రంగా పనిచేయకపోతే లేదా డ్యూటీ చేయకపోతే, సెక్షన్ 37 (లాంటి సెక్షన్లు) ప్రకారం జిల్లా కలెక్టర్ లేదా రాష్ట్ర ఎన్నికల కమిషన్ (%ాజుజ%) డిస్ క్వాలిపై (పదవి తొలగింపు) చేయవచ్చు. కొన్ని సందర్భాలలో మహిళా సర్పంచులు కేవలం పేరుకే పరిమితమై, పురుషుల చేతుల్లో అధికారాలు ఉండటం మనం చూస్తున్నాం. ఇది మారాలి. మహిళా సర్పంచులు తమ హక్కులు, బాధ్యతలను పూర్తిగా తెలుసుకుని ధైర్యంగా నిర్ణయాలు తీసుకోవాలి. ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకుని, వాటిని గ్రామ ప్రజలకు సమర్థంగా అందించాలి. గ్రామాల్లో మహిళలు సర్పంచ్లుగా ఎన్నికైనా.. అధికారాలు మాత్రం వారి భర్తలే అనుభవిస్తూ ఉంటారు. ఏదో రిజర్వేషన్ల ప్రకారం.. మహిళలను సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయించి.. గెలిచిన తర్వాత వారి భర్తలు.. పెత్తనం చెలాయిస్తూ ఉంటారు. ఇక కొందరు తమ కుమార్తెలను, తల్లులను సర్పంచ్లుగా గెలిపించినా.. పదవులు మాత్రం వారే అనుభవిస్తూ ఉంటారు. ఇది చట్ట ప్రకారం తప్పే అయినా.. అందుకు ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉన్నా.. ఎక్కడా అలాంటి దాఖలాలు కనిపించవు. గ్రామాల్లో మహిళలు సర్పంచ్లుగా ఉంటే వారు కేవలం సంతకాలు, సభలకు హాజరు కావడమే తప్పితే.. చక్రం తిప్పేది మొత్తం వాళ్ల భర్తలే అయి ఉంటారు. అనేక మహిళలు విద్యావంతులు, సామర్థ్యవంతులు అయినా... భర్తలు వారిని వంటింటికి పరిమితం చేసి, సంతకాలు మాత్రమే చేయిస్తున్నారు. సమావేశాల్లో భర్తలే మాట్లాడతారు, నిర్ణయాలు తీసుకుంటారు. పార్టీలు, ఎమ్మెల్యేలు, అధికారులు కూడా భర్తలతోనే డీల్ చేస్తున్నారు. ఇది రాజ్యాంగ సవరణ ఆశయాన్ని దెబ్బతీస్తోంది. మహిళలు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోకపోతే ఈ రిజర్వేషన్కు అర్థం లేదు. నూతనంగా ఎన్నికైన మహిళా సర్పంచ్లు ఇప్పుడే మార్పు తీసుకురాగలరు. పంచాయతీ రాజ్ చట్టం, నిధులు, విధులు బాగా అధ్యయనం చేయండి. సలహాలు తీసుకోవచ్చు, చర్చించవచ్చు కానీ నిర్ణయాలు మీరే తీసుకోండి. అధికారులకు, పార్టీలకు మీరే నేరుగా ఫోన్ చేయండి, మాట్లాడండి. గ్రామాన్ని మీరే నడపండి. పురుషుల కంటే మీరు శక్తివంతంగా చేయగలరు. భర్తలు, కుటుంబ సభ్యులు సలహా ఇవ్వవచ్చు కానీ అధికారం మీ చేతుల్లోనే ఉండాలి. మహిళా సర్పంచ్‌లారా... మీ రాజ్యం మీ చేతుల్లోనే ఉండాలి. ఇది మీ హక్కు, మీ బాధ్యత. ఈ అవకాశాన్ని వృథా చేయకండి. మీరు స్వతంత్రంగా నడిస్తేనే గ్రామాలు నిజంగా మారతాయి!

# టీకాల అవిష్కరణకు ఆద్యుడు

ఆంత్రాక్స్, రబీస్ తదితర వ్యాధులకు మందులను కనిపెట్టడంలో మూలపురుషుడై అవిరళ కృషి సల్పిన సూక్ష్మజీవ శాస్త్రవేత్త లూయీ పాశ్చర్. 19 వ శతాబ్దంలో గాలి సోకడం వల్ల అంటువ్యాధులు వస్తాయని నమ్మేవారు. గాలిలో రోగకారక క్రిములని మోసుకొచ్చే వస్తువుల వల్ల అంటు వ్యాధులు కలుగు తాయని అప్పుడు ఎవరికీ తెలీదు. సొంత కుంటుంబంలో జరిగిన విషాద సంఘటనలు, పాశ్చర్ తన పరిశోధనలను కలరా, మశూచి వ్యాధులకు మూలమైన వ్యాధి కారకాలను కనుగొనే దిశలో కొనసాగేట్లు చేశాయి. నేడు మనం చిన్న పిల్లలకు కలరా, మశూచి, పోలియో రాకుండా ముందుగానే వేయిస్తున్న 'టీకాలు' ఆ మహానుభావుని ఆలోచనే. వ్యాధి వచ్చినప్పటి కంటే రాకుండా తీసుకోనే జాగ్రత్తలే మేలని ముందుగా "వ్యాక్సి నేషన్" ద్వారా వ్యాధులను రాకుండా ముందుగానే కట్టడి చేయవచ్చని సూచించాడు. అంతేకాదు వ్యాధి సోకినా దానిని నియంత్రించి, రూపుమాపే మందులను కూడా కనుగొనేందుకు మార్గం చూపించాడు. పాశ్చర్ తన ప్రయోగాలను ఉపయోగించి సూక్ష్మజీవులు వాస్తవానికి ఇతర సూక్ష్మజీవుల నుండి ఉత్పత్తి అవుతాయని, ఊరికే గాలిలోంచి ఊడిపడవని నిరూపించారు. నేడు లక్షలాది అంటు రోగాలను తగ్గించేందుకు మన ఆధునిక వైద్యశాస్త్ర రంగంలో మందులున్నాయి. దానికి ఎంతో కృషి సల్పిన, నేటికీ నిత్యం శ్రమిస్తున్న ఎంతో మంది సూక్ష్మ జీవశాస్త్రవేత్తలకు లూయీ పాశ్చర్ వంటి వారు ఏర్పరిచిన శాస్త్రీయ విధానమే మూలాధారం. లూయీ పాశ్చర్ (డిసెంబరు 27, 1822 – సెప్టెంబరు 28, 1895) ప్రముఖ ఫ్రెంచి జీవ శాస్త్రవేత్త. వ్యాధులకు కారణం సూక్ష్మక్రిములను కనుగొని రోగ నివారణకు పాశ్చర్ బాటలు వేశారు. టీకాల ఆవిష్కారానికి ఇతడు ఆద్యుడు. మొదటి సారిగా రేబీస్ వ్యాధి కోసం టీకాను తయారుచేశాడు. రాబర్ట్ కోచ్, ఫెర్డినాండ్ కాన్తో పాటు జీవశాస్త్ర వ్యవస్థాపక త్రయంలో ఒకరు. పాలు ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టే పద్ధతిని ప్రవేశ పెట్టిన వ్యక్తిగా సుపరిచితుడు. ఈ పద్ధతిని నేడు "పాశ్చరైజేషన్" అంటారు. కొన్ని ప్రాణాంతక వ్యాధులకు సూక్ష్మక్రిములు కారణాలన్న విషయాన్ని నిరూపించాడు. పాశ్చర్ కొన్ని అద్భుత ప్రయోగాలు చేసి సూక్ష్మ జీవులు ఒకదాన్నుండి ఒకటి పుడతాయని, గాల్లోంచి ఊడి పడవని నిరూపించాడు. ఆయన ప్రతిపాదించిన రోగకారక క్రిమి సిద్ధాంతం వైద్య శాస్త్రంలో ఒక విప్లవాత్మకమైన భావనగా చెప్పుకోవచ్చు. అంతేకాక ఆయన వ్యాధి యొక్క వ్యాప్తిని అరికట్టేందుకు ఆస్పత్రులలో చేతులు కడుక్కోవడం వంటి పరిశుభ్రతా పరమైన పద్ధతులు ప్రవేశ పెట్టాడు. పాశ్చర్ అత్యంత సునిశితమైన, క్రమబద్ధమైన ప్రయోగాలు చేసి ఎన్నో ప్రమాద కరమైన సూక్ష్మజీవులను



కనుగొన్నారు. ఆ సూక్ష్మజీవులని అరికట్టే వాక్సీన్ లు రూపొందించి మనుషులనే కాక, జంతువులను కూడా ఎన్నో భయంకరమైన వ్యాధుల నుంచి కాపాడారు. పాశ్చర్ 1822 సంవత్సరం డిసెంబరు 27న ఫ్రాన్స్ లోని డోల్ గ్రామంలో జన్మించాడు. పాశ్చర్ పాఠశాలకు వెళ్ళకుండా కొంతవరకు విద్యావంతుడయ్యాడు. చిత్రలేఖనంలో మంచి ప్రతిభ కనపరిచేవాడు. తల్లిదండ్రులతో పాటు ఇరుగుపొరుగు వారివి, స్నేహితులవి బొమ్మలు పెయింట్ చేశాడు. గణితం, భౌతిక, రసాయనిక శాస్త్రాలంటే ఇష్టమున్న పాశ్చర్ ఉపాధ్యాయ జీవితాన్ని గడపాలను కొనేవాడు. పదహారేళ్ల వయసులో కాలేజీ చదువు కోసం పారిస్ లో అడుగుపెట్టాడు. డాక్టరేట్ పూర్తిచేసి 1848లో స్ట్రాస్ బర్గ్ విశ్వ విద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా నియమితులయ్యారు. యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కూతురు మేరీ లారెంట్ ను పెళ్ళిచేసుకోగా, అయిదుగురు పిల్లలు పుట్టినా, టైఫాయిడ్ వల్ల ఇద్దరు, మశూచి వల్ల ఒకరు, ముగ్గురు మరణించారు. పాశ్చర్ అంగారక పదార్థాలు ధ్రువిత కాంతిని ఏ విధంగా విచలనం చెందిస్తాయో అధ్యయనం చేసి "స్టీరియో కెమిస్ట్రీ" అనే కొత్త రసాయన శాస్త్రాన్ని రూపొందించారు. తరువాత తన పరిశోధనలను పులియడం (ఫెర్మెంటేషన్ ) వంటి అంశాలపై కొనసాగించి సూక్ష్మక్రిములపై అనాదిగా ఉన్న భావాలను ఖండించి కొత్త సిద్ధాంతాలను రూపొందించాడు. ద్రాక్షసారా (వైన్) వల్ల వచ్చే వ్యాధులు, నిల్వచేసే పద్ధతులు, వెనిగర్ తయారీ మొదలైన అనేక అంశాలపై కొత్త విషయాలు కనుగొన్నాడు.రేబీస్ అనేది వైరస్ ల వల్ల కలిగే ఓ భయంకరమైన వ్యాధి. అది కుక్కల నుండి మనుషులకి సోకుతుంది. ఈ వైరస్ బాక్టీరియాల కన్నా అతి చిన్నదైన వస్తువు. కనుక పాశ్చర్ వాడిన సూక్ష్మదర్శినిలో ఇది కనిపించ లేదు. ఆ వైరస్ వ్యాధితో కేంద్ర నాడీ వ్యవస్థ పై ప్రభావితం చేస్తుంది. పాశ్చర్ ఆ వ్యాధి సోకిన జంతువుల వెన్నుపాము నుంచి ద్రవం సంగ్రహించి, వివిధ పద్ధతుల చేత ఆ ద్రవం యొక్క రోగ తీవ్రతని క్షీణపరిచి, ఆ ద్రవాన్ని తిరిగి కుక్కల మీదకి ఎక్కించి రేబీస్ కి వాక్సీన్ ని రూపొందించారు. కోళ్లకు వచ్చే కలరా వంటి పారుడు వ్యాధిపై పరిశోధన జరిపి వ్యాధి కారకాలైన సూక్ష్మజీవులను బలహీనపరచి ఇతర కోళ్ళకు ఎక్కించి వాటిలో రోగనిరోధక శక్తి పెరిగి తర్వాత కాలంలో రోగం రాకుండా రక్షిస్తుందని నిర్ణయానికి వచ్చారు. 1870 దశాబ్దంలో టీకా పద్ధతులను పశువులలో వచ్చే ఆంత్రాక్స్ వ్యాధి మీద ప్రయోగించాడు.ఈ విధంగా కొన్ని ప్రాణాంతక వ్యాధులకు సూక్ష్మక్రిములు కారణాలన్న విషయాన్ని నిరూపించాడు. అందువలన మనిషులు గాని, జంతువులు గాని అంటు వ్యాధితో మరణిస్తే ఆ శవాన్ని దహనం చేయాలని చెప్పారు. భూమిలో పాతిపెడితే శరీరంలోని క్రిములు బయటకు వచ్చి వాటివలన ఇతరులకు ఆ వ్యాధులు వ్యాపిస్తాయని వివరించాడు. పాశ్చర్ తన పూర్తి జీవితాన్ని శాస్త్ర పరిశోధనలకు అంకితం చేశారు. సంకల్ప బలం, నిరంతర శ్రమతో విజయాన్ని సాధించవచ్చని పాశ్చర్ విశ్వాసం. పాశ్చర్ సూక్ష్మ జీవశాస్త్రంలో అత్యుత్తమ గౌరవమని పిలిచే లీవెన్ హాక్ బహుమతిని 1895లో పొందాడు. రెండు సార్లు గుండె పోటు, తరువాత పక్షవాతం వచ్చినా జీవితాంతం పరిశోధన చేసి మానవాళికి వెలకట్టలేని సేవ చేసిన పాశ్చర్ 1895 సెప్టెంబరు 28న పరమపదించారు. లూయిస్ పాశ్చర్ జ్ఞాపకర్థంగా ఆయన మరణించిన రోజైన సెప్టెంబరు 28న ప్రపంచ రేబీస్ దినోత్సవం జరుపు కుంటారు.

# ఒక రోజు పనిచేసినా బీమా వర్తిస్తుంది.. ఆ చట్టం అందించే ఆశ్రిత హితలాభం

వారి ఎదురుగా కూర్చున్న వ్యక్తిని చూపిస్తూ, 'వీరు ఫలానా జౌళిమిల్లు అధికారి. వారు పంపించిన ఆర్.సి. వెనక్కి పంపారట...' అశ్చర్యపోయారు బి.ఎస్.శ్రీకృష్ణమూర్తి. అప్పుడు వారు కార్మిక రాజ్య బీమా సంస్థ (కారాబి) మదురై ఉప ప్రాంతీయ కేంద్రం సంయుక్త నిర్దేశకుడు. నేను ఉప నిర్దేశికుడిని. ఆర్. సి. (రిటర్న్ ఆఫ్ కాంట్రిబ్యూషన్) అంటే, యాజమాన్యాలు కారాబి పరిధిలోకి వచ్చే తమ కార్మికుల బీమా చందా చెల్లింపుల వివరాలతో సమర్పించే అర్థ వార్షిక నివేదిక. నిజానికి అలా తిప్పిపంపకూడదని, కొత్తగా ఆ శాఖకు బదిలీ అయిన నన్ను, మా హితలాభ శాఖ సిబ్బంది హెచ్చరించారు. ఐతే, అలా చేయడానికి బలమైన కారణముంది. ఆ యాజమాన్యం పంపిన ఆర్.సి. లో చాలామంది పేర్లైతే ఉన్నాయి గాని వారి, వారి బీమా సంఖ్యలు లేవు. అదే చెప్పాను. 'దానిదేముందండి. వారంతా రోజువారీ వేతనంపై పని చేస్తారు. ఒకరోజు పని ఉంటే రెండోరోజు లేకపోవచ్చు. ఐనా, వారి తరఫున కూడా చందా చెల్లించాం కదా' అని అధికారి జవాబు. కదా! అన్నట్టు చూసారు శ్రీకృష్ణమూర్తి. 'మరి అలాంటి వారికి పనిలో ప్రమాదం జరిగినా కారాబి నుండి హితలాభం కోరమని వ్రాతమూలకంగా తెలపగలరా' అని సందేహం వ్యక్తపరిచాను. ఎలాగైతే ఆర్.సి. తిప్పి పంపే అధికారం మాకు లేదో, అలా హామీ ఇచ్చే అవకాశం వారికీ లేదు. కథ సుఖాంతమైంది. నేను మదురైలో పనిచేస్తుండగా, ఆ మిల్లులో ఏ పెను ప్రమాదం జరగలేదు కానీ, నేను అక్కడ పనిచేస్తున్నప్పుడే శివకాశిలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. డాన్ ఫైర్ వర్క్స్ బాణాసంచా కర్మాగారంలో 1991 సెప్టెంబర్ 20న జరిగిన అగ్నిప్రమాదంలో 39 మంది కార్మికులు మరణించారు. మరో 65 మంది గాయపడ్డారు. దాంతో పరిశ్రమలలో భద్రతాలోపాలు పైన, ముఖ్యంగా బాణాసంచా కర్మాగారాలలో ప్రమాదకర పరిస్థితుల్లో బాలకార్మికులు కూడా పనిచేయాల్సి రావడం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యకమయింది. అప్రమత్తమైన ప్రభుత్వం మాజీ ఐఏఎస్ అధికారి తంగరాజును విచారణ అధికారిగా నియమించింది. వారి ముందు ఒకరోజు విచారణలో డాన్ ఫైర్ వర్క్స్ కారాబి చట్టం క్రింద నమోదయిందని, కానీ మరణించిన వారిలో 17 మంది సహా, కొందరిని యాజమాన్యం బీమావ్యక్తులుగా నమోదు చేయించలేదని బయటపడింది. సహజంగానే అందరిలో ఆందోళన వ్యక్తమయింది. నేను కలగజేసుకుని కారాబి చట్ట నిబంధనల ప్రకారం ప్రమాదం జరిగిన నాటికి, నమోదు చేయబడని కార్మికులు కూడా, వారిని ఆ రోజే పనిలో పెట్టుకున్నా, బీమా వ్యక్తులు( ఇన్స్యూర్ పర్సన్) గానే పరిగణించబడతారని, వారి కుటుంబాలకి నిబంధనల ప్రకారం ఆశ్రిత హితలాభం ( డిపెండెంట్స్ బెనిఫిట్) చెల్లించబడుతుందని, తెలియపరిచాను. అందరూ ఆశ్చర్యపడ్డారు. ఆ ప్రమాదంలో మరణించిన వారందరి ఆశ్రితులకు, ప్రమాదం జరిగిన 30 రోజుల్లోగా, మరణించిన కార్మికుల నెల జీతాలలో దాదాపు 90 శాతం, మొదటి నెల ఆశ్రిత హితలాభం అందజేయబడింది. సెప్టెంబర్ 14, 1997 న విశాఖపట్నంలోని ప్రభుత్వ రంగ సంస్థ హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో 56 మంది మరణించారు. 150 పైగా గాయపడ్డారు. వీరిలో అత్యధికులు కాంట్రాక్ట్ కార్మికులు. ప్రమాదం జరిగేనాటికి యాజమాన్యం కారాబి చట్టం క్రింద నమోదు చేయని 37 మందితో సహా, ఆ ప్రమాదంలో మరణించిన కార్మికుల ఆశ్రితులందరికీ కూడా నెల రోజులలోగా మొదటి నెల ఆశ్రిత హితలాభం చెక్కులు అందజేయబడ్డాయి. పనిలో చేరిన రెండో రోజునో, మూడో రోజునో ప్రమాదానికి గురై ఒక కార్మికుడు మరణించడం నేను 1998 లో కేరళ రాష్ట్ర కారాబి ప్రాంతీయ నిర్దేశకుడిగా పనిచేస్తున్నప్పుడు ఉద్యోగ మండల్‌లో ఉన్న ది ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావెన్కోర్ లిమిటెడ్ కర్మాగారంలో సంభవించింది. ఆ కార్మికుని ఆశ్రితులకు కూడా మొదటి నెల హితలాభం నెల దాటకుండానే చెల్లించబడింది. 1940ల నాటి మన దేశ సామాజిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, కారాబి (కార్మిక రాజ్య బీమా సంస్థ) చట్టం ఆశ్రితులు పదాన్ని విపులార్థంలో నిర్వచించింది. మరణించిన ఉద్యోగి భార్య, 25 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన కుమారులు, వివాహం కాని కుమార్తెలు, వితంతు తల్లి ఆశ్రితులు (డిపెండెంట్స్)గా పరిగణించబడతారు. వీరెవరూ లేనిపక్షంలో, ఆ ఉద్యోగిపై వాస్తవంగా ఆధారపడి జీవిస్తున్నారని నిర్ధారించబడిన భర్త, తండ్రి, తల్లి, ఉద్యోగి తల్లిదండ్రులు మరణించిన పక్షంలో తాత, అమ్మమ్మ, నానమ్మతోపాటు వివాహం కాని లేదా విధవ సోదరి, తలిదండ్రులు ఇద్దరూ మరణించినటువంటి, చనిపోయిన కుమారుడు లేదా కుమార్తె యొక్క పిల్లలు, వివాహం కాని మైనర్ సోదరుడు లేదా సోదరి కూడా ఆశ్రితులు నిర్వచనం పరిధిలోకి వస్తారు. ఈ చట్టం ప్రకారం నెల నెలా అందే ఆశ్రిత హితలాభంతో పాటు, ఆశ్రితులకు ఉచితంగా సంపూర్ణ వైద్య చికిత్స కారాబి ఆసుపత్రుల ద్వారా అందుతుంది. అతి తక్కువ చందాతో ఇట్లాంటి బీమా సదుపాయాలు సమకూర్చే చట్టం అమలు కంటే అతిక్రమణలే సాధారణం కావడం అందరం సిగ్గుపడాల్సిన విషయం.

# డేంజర్‌లో బయో మెడికల్ వ్యర్థాలు

ప్రపంచవ్యాప్తంగా వైద్యసేవలు, ప్రయోగశాల పరిశోధనలు, బయోటెక్నాలజీ కార్యకలాపాలు విస్తరించడంతో బయోమెడికల్ వ్యర్థాల ఉత్పత్తి రోజురోజుకు పెరుగుతోంది. శస్త్రచికిత్స అవశేషాలు, రసాయన మిగులు, సూక్ష్మజీవ కల్చర్లు, వాడిన పరికరాలు వంటి పదార్థాలు సరిగా నిర్మూలించకపోతే గాలి, నీరు, నేలపై ప్రమాదకర ప్రభావాలు చూపుతాయి. అభివృద్ధి చెందిన దేశాలు ఆటోక్లేవ్, మైక్రోవేవ్ స్టెరిలైజేషన్, డిజిటల్ ట్రాకింగ్ వంటి పద్ధతులతో నియంత్రణ బలోపేతం చేస్తున్నప్పటికీ అభివృద్ధి చెందుతున్న దేశాలు మౌలిక వనరుల కొరత, శిక్షణ లోపం, నిబంధనల అమలు, నిర్లక్ష్యం వంటి సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. వేగంగా పెరుగుతున్న ఆరోగ్య సేవల అవసరం ప్రపంచవ్యాప్తంగా సమర్థవంతమైన వ్యర్థ నిర్వహణ వ్యవస్థల ప్రాముఖ్యతను మరింత పెంచుతోంది. సంక్రమణకారక జీవులు కలిగిన వ్యర్థాలు అనుకోని గాయాల ద్వారా హెపటైటిస్ వంటి ప్రమాదకర వ్యాధులను మనుషుల్లో వ్యాప్తి చేస్తాయి. రసాయనాలు, ఔషధ అవశేషాలు నదులు, చెరువులు, భూగర్భ జలాలలో కలిస్తే దీర్ఘకాలంలో చేపలు, పక్షులు, పశువుల ఆరోగ్యం దెబ్బతింటుంది. హెవీ మెటల్స్ జీవుల శరీరాల్లో నిల్వయ్యే బయో-అక్యుములేషన్ ప్రభావం ఆహార గొలుసును కూడా అస్థిరం చేస్తుంది. పక్కదారి ద్వారా మనుషులకే తిరిగి విషపూరిత ప్రభావాలు చేరుతాయి. యాంటీబయాటిక్ అవశేషాలు సూక్ష్మజీవుల్లో ఔషధ నిరోధకతను పెంపొందించి, చికిత్సను కష్టతరం చేస్తాయి. శుద్ధీకరణ లేకుండా విడుదలయ్యే వ్యర్థాలు జలవనరుల రసాయన నిర్మాణాన్ని మారుస్తాయి. భారీ లోహాలు నీటిలో కరుగుతూ చేపల నాడీ వ్యవస్థను దెబ్బతీస్తాయి. హార్మోన్ ప్రభావిత సమస్యల పెరుగుదలతో పాటు, ప్రజనన సామర్థ్యాలను కూడా తగ్గిస్తాయి. పాథోజెన్లు నీటి ద్వారా ప్రయాణించి పశువులు, పక్షులు, వన్యజీవులలో సంక్రమణలు కలిగిస్తాయి. మురికి డంపింగ్ ప్రదేశాల వద్ద సంచరించే జంతువులు కలుషిత పదార్థాలు తిని మరణిస్తాయి లేదా తీవ్రమైన అనారోగ్యం చెందుతున్నాయి. పర్యావరణ శృంఖలం లోని ఒక మెట్టుకు నష్టం కలిగితే మొత్తం ఎకోసిస్టం అస్థిరమవుతుంది. ఈ పరిణామాలు నీటి వనరుల సంరక్షణ, జీవవైవిధ్యం పరిరక్షణ అసమతుల్యతకు దారితీస్తాయి. అంతర్జాతీయంగా ఔనూ, ఖచీజ్యూ, ఔశీతీశ్రీస దీఖఅని వంటి సంస్థలు సురక్షిత పారిశుద్ధ్య ప్రమాణాలను సూచిస్తూ దేశాల సామర్థ్య వృద్ధికి సాంకేతిక సహాయాన్ని అందిస్తున్నాయి. అనేక దేశాలు బర్నింగ్ తగ్గించి నాన్-బర్న్ టెక్నాలజీల వైపు మళ్లి శాస్త్రీయ విధానాలను బలోపేతం చేస్తున్నాయి. భారతదేశం బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్, 2016 ద్వారా కలర్ కోడ్ సెగ్రిగేషన్, ఆన్‌లైన్ ట్రాకింగ్, లైసెన్స్ కలిగిన ట్రీట్మెంట్ ప్లాంట్‌లకు తప్పనిసరి బదిలీ వంటి నిబంధనలను అమలు చేస్తోంది. అయినప్పటికీ వేగవంతమైన నగరాల విస్తరణ, చిన్న క్లినిక్‌ల నియంత్రణ లోపం, శిక్షణ కొరత వంటి సవాళు ఇంకా కొనసాగుతున్నాయి. ఆటోక్లేవ్, మైక్రోవేవ్ స్టెరిలైజేషన్, కెమికల్ ఇనాక్టివేషన్, డిజిటల్ ట్రాకింగ్ వంటి ఆధునిక పద్ధతులు వ్యర్థాల ప్రమాద స్థాయిని తగ్గిస్తున్నాయి. సేఫ్టీ ఇంజనీర్డ్ శార్ప్ పరికరాలు, వ్యక్తిగత రక్షణ పరికరాల వినియోగం, ఎక్స్‌పోజర్ తర్వాత చికిత్స ప్రోటోకాల్‌లు ఆరోగ్య కార్యకర్తల భద్రతను పెంచుతున్నాయి. అనేక దేశాలు వర్కర్లకు ఇన్సూరెన్స్, ప్రమాద పరిహారం పథకాలను అమలు చేస్తూ వృత్తి ప్రమాదాలను తగ్గించే ప్రయత్నం చేస్తున్నాయి. భారతదేశం కూడా పర్యవేక్షణా వ్యవస్థను బలోపేతం చేసి, పబ్లిక్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మెరుగుపరచాలి.

# సాధారణ ప్రసవాలపై దృష్టి సారించాలి

## నిర్దేశించిన ప్రసవ లక్ష్యాలను చేరుకోవాలి
## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

పాపన్నపేట, మండలం రిపోర్టర్ - ఎం రవీందర్ (శుభోదయం న్యూస్):



ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలపై ద ృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. శుక్రవారం పాపన్నపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇప్పటికే నిర్దేశించిన ప్రసవ లక్ష్యాలను చేరుకునేందుకు గాను అధికారులు క ృషి చేయాలన్నారు. ప్రతిరోజు హాస్పిటల్ కు ఎంత మంది రోగులు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో ఆరోగ్య సేవలు మరింత మెరుగు పడ్డాయన్నారు. హాస్పిటల్ కు వచ్చే రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా పీహెచ్ సి లోని రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వాక్సినేషన్ ను పరిశీలించారు.

## ప్రజాస్వామ్యాన్ని బ్రతికించేది కమ్యూనిస్ట్ లు మాత్రమే

**సిపిఐ మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్**


ఘట్కేసర్, రిపోర్టర్ (శుభోదయం న్యూస్) :



ఘట్కేసర్ మండలంలో సిపిఐ శత జయంతి వారోత్సవాలు ఘనంగా జరిగాయి. మహేంద్ర నగర్,ఆర్ జి కే, కాచవాని సింగారం, ఏదులాబాద్ లలో అరుణ పతాకలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ మండల ప్రదాన కార్యదర్శి లొట్టి ఈశ్వర్, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు జయచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ 1925లో ఏర్పాటైన సిపిఐ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుందని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆనాడు బ్రిటీషర్లతో పోరాటాలు జరిపిందని , రైతాంగ, కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూనే ఉందని, ప్రజా హక్కుల రక్షణలో ప్రాణాలను సైతం లెక్క చేయని పార్టీ సిపిఐ పార్టీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి సయ్యద్ ఖదీర్, ఎఐవైఫ్ కార్యదర్శి సదాశివ, క్రిషయ్య, మురళి, దనంజయ, శ్రీనివాస్, లక్ష్మి, ప్రమేల,సరిత, రాజు, శంకరయ్య చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల్లో గుర్తు తెలియని వృద్ధుడు మృతి

పాపన్నపేట, మండలం రిపోర్టర్ - ఎం రవీందర్ (శుభోదయం న్యూస్):



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల ఆలయ పరిసర ప్రాంతాల్లో ఓ గుర్తు తెలియని యాచక (73) సంవత్సరాల వ ృద్ధుడు మ ృతి చెందిన సంఘటన శుక్రవారం వెలుగు చూసింది. పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గత కొన్ని రోజులుగా యాచకుడి గా ఓ వృద్ధుడు సంచారం చేస్తూ ఆలయ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తూన్న యాచకుడు చలి తీవ్రత ను తట్టుకోక. శుక్రవారం పడి ఉండడాన్ని గమనించిన స్థానికులు పాపన్న పేట పోలీసులకు సమాచారం అందివ్వ డంతో సమాచారం అందుకున్న పాపన్న పేట పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించ గా వృద్ధుడు మృతి చెందినట్లు గుర్తించి. ఆచూకీ కోసం పరిశీలించగా ఎలాంటి ఆచూకీ లభ్యం కాకపోవడంతో పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మృతుడి శరీరంపై నీలం రంగు చొక్క ధరించి తెల్లని గడ్డం కలిగి ఉన్నాడని. మృతుడి నీ గుర్తించిన సంబంధికులు పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ 8712657920, మెదక్ రూరల్ సీఐ కార్యాలయం లో సంప్రదించాలని కోరారు

# న్యాయపోరాటం విస్తృతం చేస్తాం!!





**ప్రభుత్వమే భేషరతుగా భవనం నిర్మించి ఇవ్వాలి**
**రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి**

గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్):

గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో తమలపాకుల వ్యాపారం నిర్వహించే సిరిశెట్టి మల్లేష్ భవనం అక్రమ కూల్చి వేతపై న్యాయపోరాటం విస్తృతం చేస్తాం అని తన డిమాండ్ వినిపించారు. రామ గుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి. ఈ మేరకు శుక్రవారం అఖిలపక్ష పార్టీలు ఇచ్చిన పిలుపుమేర బాధిత కుటుంబానికి మద్దతుగా రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి విజ్ఞప్తి పత్రాన్ని అందజేశారు. ప్లకార్డు లు ప్రదర్శించి కాంగ్రెస్ ప్రభుత్వం అలాగే స్థానిక ఎమ్మెల్యేపై మండిపడ్డారు. ఈ సందర్భంగా బిజెపి మహిళా నేత సంధ్యారాణి మీడియాతో మాట్లాడుతూ అక్రమ కూల్చివేతను ఎట్టి పరిస్థితుల్లో నూ ఉపేక్షించం అని అన్నారు. న్యాయం కోసం ఆరు రోజులు గా ప్రధాన చౌరస్తాలో కూల్చిన భవనం ఎదుట సత్యాగ్రహ దీక్ష చేస్తున్న కుటుంబ సభ్యుల, బాధితుల ఏడుపు తప్పక తాకుద్ధి అని హెచ్చరించారు. ప్రభుత్వమే భేషరతుగా భవనం నిర్మించి ఇవ్వాలి అని, ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు.

## దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత కడమండ శ్రీహరికి ఘనంగా సన్మానం

గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్):



స్థానిక గోదావరిఖని ప్రధాన చౌరస్తా మాల సంఘం రామగుండంలో కనుకుంట్ల రమేష్, చిలుక ప్రసాద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత కడమండ శ్రీహరి కి దళిత సంఘాల ఆధ్వర్యంలో సన్మానోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలోమాల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మాలెం మధు ,జక్కుల నారాయణ, విలేకరులు ఆర్ఎస్ న్యూస్ రిపోర్టర్ గద్ద అనిల్ కుమారస్వామి, మరియు ఆర్ఎస్ న్యూస్ మేనేజింగ్ డైరెక్టర్ సాంబ శివరావు, ఆర్ఎస్ న్యూస్ రిపోర్టర్ డాక్టర్ నంబయ్య, ప్రసాద్,సంజీవరావు,నంది నాగేష్,అప్పల పోశం తదితరులు పాల్గొన్నారు.

## గౌడ అఫీషియల్ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ (గోపా ) స్వర్ణోత్సవాలలో పాల్గొన్న పెద్దపల్లి జిల్లా గోపా ప్రతినిధులు



రామగుండం మండలం, రిపోర్టర్- (శుభోదయం న్యూస్):

హైదరాబాదులో శుక్రవారం రోజున జరిగిన గొపా 50 సంవత్సరాల వేడుకల్లో గోదావరిఖ నించి గోపాల్ సభ్యులు మరియు ప్రతి నిధులు అధిక సంఖ్యలో తరలి వెళ్లి కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమానికి గొప్ప రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ అధ్యక్షత వహించగా పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, శాసన మండలి మాజీ అధ్యక్షులు కంకమామిడి స్వామి గౌడ్, మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారదా గౌడ్ తదితరులు ముఖ్య అతిథులు గా పాల్గొని గౌడుల ఐక్యత గురించి అభివృద్ధి గురించి మాట్లాడారు. ఇందులో గోపా జిల్లా అధ్యక్షుడు మంద రమేష్ గౌడ్ ,ప్రధాన కార్యదర్శి బందా రపు యాదగిరి గౌడ్ కోశాధి కారి కొక్కిస దేవేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు గాదర్ల కొమరయ్య గౌడ్,ముక్క రాజయ్య గౌడ్, నాగ భూషణం గౌడ్, ప్రశాంత గౌడ్ ,బొమ్మ ఎల్లయ్య గౌడ్, జగదీశ్వర్ గౌడ్ ,శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి తమ లక్ష్యం

**మురుగు కాలువను శుభ్రం చేయిస్తున్న సర్పంచ్ మిసాల పార్వతమ్మ**

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, శుభోదయం న్యూస్, డిసెంబర్ 26:



గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చెయ్యడమే తమ లక్ష్యమని, వీపనగండ్ల గ్రామ సర్పంచ్ మిసాల పార్వతమ్మ అన్నారు. శుక్రవారం వివిధ కాలనీలలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులతో మురుగు కాలువను శుభ్రం చేయించి శభాష్ అనిపించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మిసాల పార్వతమ్మ మాట్లాడుతూ... ప్రమాణస్వీకారం చేసిన మరుసటి రోజు నుండి వివిధ కాలనీలను సందర్శించి అత్యవసరమైన దగ్గర, డ్రైనేజీ మురుగునీరును శుభ్రం చేయించడం జరిగిందని తెలిపారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల సహకారంతో దశలవారీగా గ్రామాన్ని అని విధాలుగా అభివృద్ధి చేయుటకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## వేం నరేందర్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నేతలు.

**పుట్టినరోజు సందర్భంగా ఘనంగా సన్మానించిన దండుగుల యాదగిరి.**

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, శుభోదయం న్యూస్, డిసెంబర్ 26:



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారులు, వేం నరేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి దండుగుల యాదగిరి. ఈ సందర్భంగా దండుగుల యాదగిరి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వానికి సలహాదారులుగా ఉంటూ ముందుకు సాగుతున్న వేం నరేందర్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు షైయిన్షా, దండుగుల సందీప్, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# 'ఖని' లో ప్రారంభమైన వింటర్ ఉత్సవ్ మేళా -2026 ఎగ్జిబిషన్





రామగుండం మండలం, రిపోర్టర్- (శుభోదయం న్యూస్):

తేదీ 25/12/2025 రోజున కాశ్మీర్ అందాలు, జలకన్యల విన్యాసాల తో నూతనంగా గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్ లో ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన రామ గుండం నియోజకవర్గం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మరియు వారి సతీమణి మనాలి ఠాకూర్.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లా బిజెపి అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి భేషరత్తుగా క్షమాపణ చెప్పాలి

**యాదవ హక్కుల జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ డిమాండ్**

తెలంగాణ స్టేట్ బ్యూరో రామారావు (శుభోదయం న్యూస్):



బీజేపీ నాయకుడు పిల్లి రామ రాజు యాదవ్ పై నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి మరియు వారి అనుచరులు దాడి చేయడాన్ని ఖండిస్తూ వెంటనే నాగం వర్షిత్ రెడ్డి ను పార్టీ నుండి సస్పెండ్ చెయ్యాలని అలాగే పిల్లి రామ రాజు యాదవ్ కు క్షమాపణలు చెప్పాలని నల్గొండ లోని క్లాక్ టవర్ వద్ద యాదవ యుద్ధ నౌక , జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ డిమాండ్ చెయ్యడం జరిగింది యాదవులంటే రెడ్లకు అంత చులకన ఎందుకు అని రాజకీయాల్లో మా యాదవులు ఉండడం మీరు జీర్ణించుకోలేకపోతున్నారు మా యాదవులు ఓట్లతో గెలిచినవారు మేమంటే ఎందుకు చులకన యాదవులంటే శ్రీకృష్ణ వారసులం మాట ఇస్తే దానికి కట్టుబడి ఉండే వాళ్ళం మా జోలికి వస్తే సహించేది లేదు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వెంకట నరసన్న యాదవ్, లక్ష్మీ యాదవ్, బద్దుల రమేష్ యాదవ్, మేకల వెంకటేష్ యాదవ్, తిరుగుడు రవి యాదవ్, మరియు కాడ మల్లేష్ యాదవ్, వందలాది యాదవ సంఘాలు మరి బీసీ సంఘాలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# కేవల్ కిషన్ ఆశయాలకోసం ఉద్యమిద్దాం

## పేదప్రజల గుండెల్లో పదిలంగా వున్నా మహనీయుడు కేవల్ కిషన్

## పొలం పల్లి వద్ద సమాది వద్ద స్మృతి వనం ఏర్పాటు చేయాలి..

మెదక్ జిల్లా ప్రతినిధి - బాలా గౌడ్ (శుభోదయం న్యూస్):



పేద ప్రజల గుండెల్లో కేవల్ కిషన్ ఎప్పటికి వుంటారని అయన ఆశయాల కోసం ఉద్యమించాలని ముదిరాజ్ మహా సభ రాష్ట్ర కార్యదర్శి బండ నరేందర్ అన్నారు. శుక్రవారం రోజున కామ్రేడ్ కేవల్ కిషన్ 65వ వర్ధంతి సందర్భంగా ఆయన మెదక్ పట్టణములోని రామాలయం వద్ద కేవల్ కిషన్ విగ్రహానికి ముదిరాజ్ మహాసభ నాయకులు విగ్రహానికి పూలమల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ కేవల్ కిషన్ ఎన్నో ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగమును సైతం వదులుకున్నాడు. పేద ప్రజల హక్కుల కోసం పోరాట మార్గాన్ని ఎంచుకున్నాడు. శ్రామికులను, కార్మికులను ఐక్యం చేశాడు. అందరి హ ృదయాల్లో చెరగని ముద్ర వేశాడు. ప్రజల్లో రోజు రోజుకూ పెరుగుతున్న చైతన్యం, తిరుగుబాటును చూసి పెత్తందారులు భూస్వాములు వణికిపోయారు. ఈ ధైర్యం కామ్రేడ్ కేవల్ కిషన్ అని, అతన్ని ఎలాగైనా చంపాలని కుట్ర పన్నారు. 1960 డిసెంబర్ 26న పొలంపల్లి దగ్గర రోడ్ యాక్సిడెంట్ చేసి హత్య చేశారు. ఆయనను భౌతికంగా చంపారు. ఆయన ఆశయాలను మాత్రం ప్రజల నుంచి వేరు చేయలేకపోయారు. ఎక్కడైతే కేవల్ కిషన్ హత్య చేయబడ్డాడో అక్కడే ఆయన సమాధిని నిర్మించి ప్రతియేటా ఎడ్లబండ్లతో జాతర ఘనంగా జరుపుకుంటారు. ప్రజల కోసం చేసిన పోరాటంలో మరణం లేని వీరుడు ఎవరైనా ఉన్నారంటే అతడు కామ్రేడ్ కేవల్ కిషన్ యే అని కొనియాడారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పెట్టిచాకిరి, కుల వివక్షత, అంటరానితనం, స్త్రీలపై వేధింపులు వ్యతిరేకంగా పోరాటాలు చేశారు.సామాజిక, ఆర్థిక అణచివేతలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో భూస్వాములకు వ్యతిరేకంగా నిలబడ్డాడు. సామాజిక వివక్షతపై, జమీందారుల ఆగడాలతో విసిగిపోయిన ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకొచ్చి పోరాటాలు నిర్వహించాడు. మెదక్ పరిసర ప్రాంతాల్లోని ప్రజలు కేవల్ కిషన్ చేసిన పోరాటాల జ్ఞాపకంగా పుట్టిన పిల్లలకు కేవల్ కిషన్, కేవల్ కిషణమ్మ వంటి పేర్లు పెట్టుకుని ఆయన పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఆ పోరాటాల స్ఫూర్తిని నిత్యం కొనసాగించలాని అన్నారు.. జిల్లా కేంద్రంలో జరిగే అనేక ప్రజా పోరాటాల రూపకల్పనకు కేవల్ కిషన్ భవన్ వేదికగా నిలవడం ఆయన పోరాట స్మ ృతులను మననం చేసుకోవడమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో అది సూరి బండి గోపాల కృష గోవింద్ రాజ్ గోదల కృష బీమరి కిశోర్ శేఖర్ సందీప్ ప్రభకర్ శ్రీనివాస్ ,పిట్ల సాయిబాబ ముదీరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని అడ్డుకోవడం సరైనది కాదు

## కూల్చివేతల బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలి

## టీఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్

గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్):




రామగుండం నియోజకవర్గం తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ , జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ మాట్లాడు తూ రామగుండం నియోజక వర్గం లో అభివృద్ధిపై రోడ్ల వెడల్పు కార్యక్రమంలో భాగంగా కూల్చివేతలపై జరుగుతున్న పరిణామాల దృష్ట్యా గత కొన్ని రోజులుగా కూల్చివేతలు జరుగుతున్న నేపథ్యంలో దుకాణ సము దాయాలు కోల్పోయి నటు వంటి చిరు వ్యాపారులకు నష్టం జరుగుతున్నదని ఇక్కడ ఉన్నటువంటి కొంత మంది నాయకులు చేస్తున్న ఆరోపణలను తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ఏదైతే ఉందో ఇక్కడి రామ గుండం నియోజకవర్గం లో గత 50 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ఇరుకుగా ఉన్న రోడ్లు ,దుకాణ భవనాలు ఉండడం కనీసం కార్లు, కూడా వెళ్లలేనటువంటి పరిస్థితి ఉందని ఏదైనా పండగలు వచ్చినా సందర్భంగా రద్దీ ఉన్న నేపథ్యంలో ఈ ప్రాంతంలో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని శాసన సభ్యులు రోడ్ల వెడల్పు కార్యక్రమం అభివృద్ధి పేరుతో చేస్తున్న కార్యక్రమాలను ఇక్కడున్న పార్టీలు అడ్డు కోవడం ఏ మాత్రం సరైన పద్ధతి కాదని అన్నారు. రామ గుండం నియోజక వర్గంలో అభివృద్ధిని ప్రజలంద రూ హర్షిస్తుంటే కేవలం ఇక్కడ ఉన్న కొంత మంది మాత్రమే వ్యతి రేకించడం కరెక్ట్ కాదని అన్నారు. ఏదైతే చిరు వ్యాపారస్తులకు అన్యాయం జరుగుతుందని కొంత మంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారో. ఆదుకాణాలు పోగొట్టుకున్న చిరు వ్యాపారుల అందరికీ అదే స్థానంలోప్రతి ఒక్కరికి దుకాణ సముదాయాలు కట్టిస్తున్నారని స్వయంగా చిరు వ్యాపారులే చెప్పినప్పటికీ. ఇక్కడున్న రాజకీయ కొంత మంది తమ స్వలాభం కోసం వారిని రెచ్చగొట్టి ఆందోళనకు దిగడం దురదృష్టకరమన్నారు. అలాగని చిరు వ్యాపారులకు నష్టం జరగడం మా పార్టీ కూడా వ్యతిరేకిస్తుంది కానీ వారికి న్యాయం జరగాలని మేము కూడా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అలాగే ఎవరికైతే చిరు వ్యాపారులకు అన్యాయం జరుగుతుందో వారికి కూడా మేము ప్రభుత్వమునకు గాని ఎమ్మెల్యే గారికి న్యాయం జరగాలని గాని విన్నవిస్తున్నాము. ప్రతి ఒక్కరి కి నష్టపోయిన వారందరికీ త్వరలోనే న్యాయం చేయాలని తెలంగాణ రక్షణ సమితి పార్టీ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో పార్టీ యువజన నాయకులు శనిగారపు శివ, కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ స్వర్ణకార సంఘ కళ్యాణ మండప నిర్మాణానికి సహకరిస్తా





**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్**

రామగుండం మండలం, రిపోర్టర్ - (శుభోదయం న్యూస్):

రామగుండం కార్పొరేషన్ ఏరియా స్వర్ణకార సంఘ కళ్యాణ మండప నిర్మాణానికి సహకరిస్తానని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ అన్నారు. శుక్రవారం స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే దంపతులకు స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సత్కార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బెంగాలీ వర్కర్ల నుండి స్థానిక స్వర్ణకారులకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించడానికి కృషి చేస్తానని అలాగే స్వర్ణకార కుటుంబాల వివాహానికి గాను కళ్యాణ మండప నిర్మాణానికి ఆర్థిక చేయుత అందిస్తానని అలాగే పుస్తే, మట్టెలను కేవలం స్వర్ణకారులు మాత్రమే తయారుచేసి విక్రయించేలా ప్రభుత్వం తరపున జీవో జారీ చేయడానికి గాను అసెంబ్లీలో మాట్లాడతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ ఏరియా స్వర్ణకార సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండపర్తి నర హరి, కట్ట నగేష్ కుమార్, పెద్ద పల్లి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు రంగు శ్రీనివాస్, నాయకులు శ్రీ రామోజు సత్యనారాయణ, గుగ్గిల రవీంద్రా చారి, కట్ట శ్రీధరచారి, శ్రీరామోజు జగన్, గాలిపెల్లి రమేష్, విజయగిరి సదా నందం, ప్రసాద్, బొజ్జ పురు షోత్తం, కందుకూరి అశోక్, శ్రీరామోజు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరిసుకొని వ్యక్తి ఆత్మ హత్య

శేర్లింగంపల్లి, నియోజకవర్గం ప్రతినిధి - హేమా ప్రియ (శుభోదయం న్యూస్):



మియాపూర్ మక్తా పరిధిలోని ప్రజయ్ షెల్టర్ అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్న వ్యక్తి కిటికీకి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.మృతుడికి భార్య, రెండు సంవత్సరాల కుమార్తెతో కలిసి అద్దెకు నివాసం ఉంటూ వచ్చాడు. గత కొంతకాలంగా ఉపాధి లేకుండా మద్యం సేవనానికి బానిసగా ఉన్నట్లు, భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగినట్లు స్థానికుల సమాచారం. కొన్ని సందర్భాల్లో మద్యం మత్తులో అనవసరమైన గొడవలకు దిగడంతో దాడులకు కూడా గురైనట్టు తెలిసింది.ఇటీవల మృతుడి భార్య తన రెండు సంవత్సరాల కుమార్తెకు పోలియో చుక్కలు వేయించేందుకు శనివారం తన స్వగ్రామానికి వెళ్లింది. ఈ క్రమంలో భర్త ఫోన్ కాల్స్‌కు స్పందించకపోవడంతో అనుమానం వచ్చిన ఆమె, సమీపంలోని వారి సహాయంతో ఇంటి తలుపును పగులగొట్టి లోపలికి వెళ్లారు.అప్పటికే మృతుడు బెడ్‌రూమ్ కిటికీకి చున్నీతో ఉరి వేసుకుని మృతి చెందినట్లు గుర్తించారు. ఈ విషయాన్ని స్థానికులు మరియు మృతుడితో సన్నిహితంగా ఉండే అతని స్నేహితుడు తెలిపారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతికి గల స్పష్టమైన కారణాలు పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాతే తెలుస్తాయని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# కేంద్రీయ విద్యాలయ ఏర్పాటుకు ఫలించిన బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు,ఎంపీ డీకే అరుణ కృషి.

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) :



ఈ ఏడాది మార్చి 12వ తేదీన పార్లమెంట్ సమావేశాలలో కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటును ప్రస్తావించిన ఎంపీ డీకే అరుణ.మహబూబ్ నగర్ పార్లమెంట్ లోని మక్తల్,కొడంగల్ నియోజకవర్గాలతో పాటు జోగులాంబ గద్వాల పట్టణ కేంద్రంలో కేంద్రీయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలనీ కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసిన ఎంపీ డీకే అరుణ.ఇవాళ జోగులాంబ గద్వాల జిల్లాలోని మల్దకల్ మండల కేంద్రంలో కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి స్థలాన్ని కేంద్ర ప్రతినిధుల బృందం రాష్ట్ర ఉన్నతాధికారులు పరిశీలించి ఎంపిక ఖరారు చేశారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు స్థల పరిశీలన సమయంలో అనువైన ప్రదేశం, మౌలిక సదుపాయాలు, పర్యావరణ అంశాలను పరిగణనలోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారని అన్నారు. జిల్లా అధికారులు, కేంద్ర ప్రతినిధులు కలిసి జోగులాంబ గద్వాల జిల్లాలోని మల్దకల్ లో పర్యటించి విద్యార్థుల సౌకర్యార్థం, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అనువైన స్థలాన్ని పరిశీలించి, ఎంపిక చేశారు. కేంద్రీయ విద్యాలయ ఏర్పాటుకు స్థల ఎంపిక గొప్ప ముందు అడుగు అని ఎంపీ డీకే అరుణ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర విద్య శాఖ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి జిల్లాలో కేంద్రీయ విద్యాలయల ఏర్ప ట్లు చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు....!!

# ఈరోజు గద్వాలకు కర్ణాటక ఎమ్మెల్యే బసన గౌడ దద్దల్ రాక!!

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) : గద్వాల :



కర్ణాటకలోని రాయచూర్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బసన గౌడ దద్దల్ శనివారం జోగులాంబ గద్వాల జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు.కర్ణాటక రాష్ట్రంలో ఎస్టీ లుగా గుర్తింపు పొందిన వాల్మీకి బోయలను, తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎస్టీ జాబితాలో చేర్చాలనే సుదీర్ఘ కాలపు డిమాండ్‌పై ఈ పర్యటనలో చర్చించనున్నారు. వాల్మీకి బోయల సామాజిక, ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు, వారిని ఎస్టీలుగా గుర్తించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు అవసరమైన భవిష్యత్ కార్యాచరణను జోగులాంబ గద్వాల జిల్లాలోని వాల్మీకి బోయ నాయకులతో ఎమ్మెల్యే ఈ సందర్భంగా చర్చించనున్నారు.పర్యటనలో భాగంగా జిల్లాలోని వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన నూతన సర్పంచులు, ఉప సర్పంచు లకు ఎమ్మెల్యే బసన గౌడ దద్దల్ ఘనంగా సన్మానించనున్నారు. స్థానిక వాల్మీకి బోయ సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన పట్టాలను రద్దు చేసే కోణంలో కాంగ్రెస్ పార్టీ ఉందా..?

**దళిత సామాజిక హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు చిలుక ప్రసాద్**

రామగుండం మండలం, రిపోర్టర్ (శుభోదయం న్యూస్ ):

గోదావరిఖని పట్టణంలో అక్ర మంగా కూల్చివేతల నిరసిస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ ఆఫీసు దగ్గర అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తూ నిరసన తెలియజేస్తూ అనంతరం మాట్లాడుతూ ఈ రామగుండం ప్రాంతంలో రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో మేము సింగరేణి స్థలాల క్రమబద్ధీకరణ పోరాట సమితి అనే పేరుతో ఈ ప్రాంతంలో నివసిస్తున్న వారందరికీ ఇళ్ల స్థలాలు పట్టాలు కావాలని కోరుతూ అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని కుల సంఘాలను మృతి సంఘాల తో అనేక ఉద్యమ పోరాటాలు చేసి ఆ పోరాటాల ఫలితంగా రాష్ట్రంలో సింగరేణి పరివాహక ప్రాంతంలో మొట్ట మొదటి సారిగా మన రామగుండం ప్రాంతంలో అప్పటి ముఖ్య మంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి సింగరేణి ఒప్పించి ఇండ్ల స్థలాలకు పట్టాలి ప్రేమించడం జరిగింది. అట్టి పట్టాల ఆధారంగా నిరు పేదలు నివాస గృహాలు ఏర్పరచుకొని రోడ్ సైడ్ లో ఉన్నటువంటి వారు షాపులు ఏర్పాటు చేసుకొని జీవనోపాధి పొందుతు వారి వారి కుటుంబాలను పోషించు కుంటున్నారు. కానీ నేడు అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ పార్టీ



ముఖ్యమంత్రి వైయస్ రాజ శేఖర్ రెడ్డి ఇచ్చినటు వంటి పట్టాలను బేఖాతరు చేస్తూ నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తూ నివాస గృహాలను మరియు షాపులను సైతం కూల్చివేసి నిరాశ్రయం చేయడం చూసి నట్లయితే గతంలో ఇచ్చిన పట్టాలు సుమారు 25 వేల పట్టాలను రద్దు చేసే కోణంలో ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అవ లంబిస్తున్న విధానమే ఇందుకు నిదర్శనం కావున గౌరవ శాసన సభ్యులు ఈ విషయాలపై పునరా ఆలోచన చేసి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని దళిత సామాజిక హక్కుల పరిరక్షణ సమితి నుండి మేము కోరుచున్నాము.

# కన్నాల గ్రామానికి నూతన రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు





**కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ ఆధ్వర్యంలో మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం**

రామగుండం మండలం, రిపోర్టర్- (శుభోదయం న్యూస్):

పెద్దపల్లి జిల్లా మంథని మండలం కన్నాల గ్రామానికి సంబంధించి నాగారం బస్టాండు నుండి కన్నాల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు రహదారి విస్తరణ పనులకు 2. 50 కోట్ల రూపాయల నిధులు అలాగే కన్నాల నుండి మల్లేపల్లి వరకు నూతన రహదారి నిర్మాణానికి 1.80 కోట్ల నిధులు మంజూరు చేసిన గౌరవ ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు గారి చిత్రపటానికి కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ఆధ్వర్యంలో పాలభిషేకం చేయడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ కన్నాల గ్రామానికి రెండు కీలకమైన రోడ్లు మంజూరు చేసిన శ్రీధర్ బాబు కి జీవితాంతం రుణపడి ఉంటాను అని ధన్యవాదాలు తెలియజేశారు. మండల అధ్యక్షులు ఐలీ ప్రసాద్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో శ్రీధర్ బాబు గారు ఇచ్చిన హామీ మేరకు కన్నాల గ్రామానికి ప్రత్యేక శ్రద్ధతో రోడ్లు మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పోయిల రాజయ్య మాజీ సర్పంచ్ బెల్లంకొండ పుల్లారెడ్డి ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షుడుఐలీ ప్రసాద్ గారు మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న జిల్లా కిసాన్ సెల్ కాంగ్రెస్ చైర్మన్ సురేందర్ రెడ్డి వార్డు సభ్యులు వంగల కీర్తన, పరుశవేన అనిల్, తోట శ్రావణ్, రామగిరి సంపత్, కిసాన్ గ్రామ శాఖ అధ్యక్షులు పాపి రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయ కులు ముసుగుల రమేష్ రెడ్డి, కావటి సందీప్, ఉడుత పర్వతాలు యాదవ్, చిదురాల సురేందర్ రెడ్డి, బెల్లంకొండ ప్రభాకర్ రెడ్డి, బెల్లంకొండ భూమారెడ్డి, ముసుగుల జగ్గారెడ్డి, కావటి సతీష్, జంగిలి శ్రీనివాస్, పోయిల కిట్టు, అయిలి శ్రీనివాస్, తది తర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి "ప్రజా" స్పందన

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్) డిసెంబర్ 26:

అనునిత్యం ప్రజా సేవలో ఉంటున్న ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ జన్మదినం సందర్భంగా, పేదలకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని, రిటైర్డ్ తహసిల్దార్ రాజేశ్వర్ రావు, అన్నారు. శుక్రవారం డివిజన్ లోని సదాశివ హై స్కూల్లో పుష్పగిరి కంటి ఆసుపత్రి సహకారంతో, మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ తహసిల్దార్ రాజేశ్వర్ రావు, పుష్పగిరి కంటి హాస్పిటల్ నిర్వాహకులు మహేందర్ యాదవ్ లు హాజరై రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పేద ప్రజల కోసం ఉచిత కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని, వారి సేవలు మరి ఎంతో మందికి ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఉచిత కంటి వైద్యం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, ముఖ్యంగా పేదలు, వృద్ధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులు కంటి పరీక్షలను 522 మందికి నిర్వహించి, 60 మందికి కంటి







ఆపరేషన్ చేయించాలని వైద్యులు తెలిపారు. శుక్రవారం నాడు 15 మందికి ఆపరేషన్ చేయించుకున్నారు. మిగతా వారికి బుధవారం నాడు కంటి ఆపరేషన్ చేయించి, అవసరమైన వారికి అదే రోజు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ జన్మదిన సందర్భంగా అద్దాలను పంపిణీ చేస్తున్నట్లు ముద్దం యువసేన సభ్యులు తెలిపారు. స్థానిక ప్రజలు సుమారుగా 522 మంది హాజరై వివిధ పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి డాక్టర్లు హిందూ, వేణు, వరుణ్, హాస్పిటల్ సిబ్బంది, రిటైర్డ్ తహసిల్దార్ రాజేశ్వరరావు మహేందర్ యాదవ్, ప్రోగ్రాం ఆర్గనైజర్స్ మల్లేష్ యాదవ్, శేఖర్ యాదవ్, బుర్రి యాదగిరి, డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్ భాయ్, ప్రధాన కార్యదర్శి మేకల హరినాథ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు లలిత గౌడ్, డివిజన్ బీసీ సెల్ అధ్యక్షుడు మట్టి శ్రీనివాస్, కిరణ్ గౌడ్, మధు గౌడ్, టిప్పు యాదవ్, దేవేందర్, రాజు గౌడ్, పోచయ్య, పిట్ల రాజు, అశోక్, గణేష్, చారి, షర్ఫుసోఫీ, అజీమ్ మాము, మోహన్, శ్యామ్, మహేష్, వీరేష్, దుర్గ, సుమలత, కొండమ్మ, మంజుల, దేవి కవిత, అఫీజా, కమల, సునంద, హేమలత, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, బిఆర్ఎస్ పార్టీ అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫీల్డింగ్ చేస్తూ గాయపడిన ఐపీఎల్ స్టార్. స్ట్రెచర్ మీద ఆస్పత్రికి తరలింపు..!

ఐపీఎల్లో మెరుపు ఇన్నింగ్స్లతో అలరించే అంగ్‌క్రిష్ రఘువంశీ అనుకోకుండా ఆస్పత్రి పాలయ్యాడు. దేశవాళీ టోర్నీలో ఆడుతూ గాయపడడంతో అతడిని దవాఖానకు తీసుకెళ్లారు. విజయ్ హజారే ట్రోఫీలో ముంబై తరఫున బరిలోకి దిగిన అంగ్‌క్రిష్ శుక్రవారం ఉత్తరాఖండ్‌తో మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తుండగా గాయపడ్డాడు. నడలేని స్థితిలో ఉన్న అతడిని స్ట్రెచర్ మీద బయటకు తీసుకొచ్చి.. సమీపంలోని ఎస్‌డీఎంహెచ్ ఆస్పత్రిలో చేర్పించారు. వన్డే ఫార్మాట్‌లో జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీలో ముంబైకి అంగ్‌క్రిష్ రఘువంశీ ఆడుతున్నాడు. జైపూర్‌లో శుక్రవారం ఉత్తరాఖండ్‌పై 11 పరుగులతో నిరాశపరిచిన అతడు.. ఫీల్డింగ్‌లో కష్టమైన క్యాచ్ అందుకునే క్రమంలో గాయపడ్డాడు. ఎలాగైనా బంతిని ఒడిసిపట్టేందుకు ప్రయత్నించిన ఈ యువకెరటం తల, భుజాలకు గాయాలయ్యాయి. దాంతో.. నొప్పితో మైదానంలోనే కూలబడిన అతడిని ఫిజియో వచ్చి పరీక్షించాడు. అయినా పరిస్థితి మెరుగవ్వకపోవడంతో సిబ్బంది స్ట్రెచర్ మీద అంగ్‌క్రిష్‌ను బయటకు తీసుకెళ్లారు. అనంతరం.. ఆస్పత్రిలో చేర్పించారు. ప్రస్తుతం అతడి ఆరోగ్యం నిలకడగా ఉందని సమాచారం. ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ బ్యాటింగ్ అస్త్రంగా పేరొందిన అంగ్‌క్రిష్ టాపార్డర్ బ్యాటర్. ఇప్పటివరకూ రెండు సీజన్లలో 22 మ్యాచులు ఆడిన ఈ చిచ్చరపిడుగు 463 పరుగులు సాధించాడు.

## సరదా గా ఈత కు వెళ్ళి ప్రమాద వశాత్తూ నీటిలో మునిగి ఓ యువకుడు మృతి

పాపన్నపేట, మండలం డిసెంబర్ 26: (శుభోదయం రిపోర్టర్ ఎం రవీందర్)




ఓ యువకుడు మృతి చెందిన సంఘటన ఘనపూర్ ప్రాజెక్టు రెండవ బ్రిడ్జి వద్ద శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అందొల్ మండల పరిధిలోని మాన్సాన్ పల్లి గ్రామానికి చెందిన ప్రసాద్ (16) తన మిత్రులతో కలిసి మెదక్ చర్చ్ కు వెళ్లి తిరుగు ప్రయాణం లో ఏడుపాయల వద్ద ఉన్న ఘనపూర్ ప్రాజెక్టు రెండవ బ్రిడ్జి వద్ద ఈత కొట్టేందుకు మిత్రులతో కలిసి స్నానం ఆచరిస్తుండగా ప్రమాద వశాత్తూ నీటిలో మునిగి పోతుండడం తో అక్కడే ఉన్న మిత్రులు గమనించి ప్రసాద్ ను కాపాడేందుకు వెళ్ళగా భయం తో ప్రసాద్ పెట్టుకోవడంతో కాపాడేందుకు వెళ్ళిన మరో మిత్రుడు నీటిలో మునిగి పోతుండడంతో అక్కడే ఉన్న మత్స్యకారుడు గమనించి ఒకరిని కాపాడగా ప్రసాద్ నీటి లో మునిగి పోయాడు. దీంతో మిత్రులు భయభ్రాంతులై పాపన్న పేట పోలీసులకు సమాచారం అందివ్వడంతో పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహాన్ని వెలికి తీసి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి మిత్రుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఫిక్స్

**హైదరాబాద్ :** తెలంగాణ శీతకాల అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఫిక్స్ అయ్యింది. 2025, డిసెంబర్ 29 నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి.ఈ మేరకు గవర్నర్ ఆమోదంతో తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి నర్సింహాచార్యులు నోటిఫికేషన్ జారీ చేశారు. అసెంబ్లీ సెషన్ ప్రారంభమైన తర్వాత సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై బీఏసీ బిజినెస్ అడ్వైజరీ కమిటీ, సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు.ఈ సెషన్‌లో కృష్ణా,గోదావరి నీటి కేటాయింపులు, పాలమూరు-రంగారెడ్డి సహా పెండింగ్ ప్రాజెక్టులపై సమగ్ర చర్చ నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోన్నట్లు సమాచారం. అలాగే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రణాళిక గురించి హౌస్?లో డిస్కస్ చేయనున్నట్లు సమాచారం.ఓ వైపు కృష్ణా, గోదావరి నీటి కేటాయింపుల విషయంలో ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు చేయడం..మరోవైపు ఆయనకు కౌంటర్?గా అసెంబ్లీకి రావాలని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసరడంతో ఈ సెషన్?పై ఉత్కంఠ నెలకొంది. బీఆర్ ఎస్ పార్టీ ఓటమి పాలైనప్పటి నుంచి అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉంటున్న అపొజి షన్ లీడర్ కేసీఆర్,ఈ సారైనా అసెంబ్లీకి వస్తారా లేదా అనే దానిపై ఆసక్తి నెలకొంది.

## గజ్వేల్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమం

**సిద్దిపేట :** గజ్వేల్ నియోజకవర్గంలో నూతనంగా గెలిచిన 94 మంది సర్పంచ్ లను మంత్రులు పొన్నం ప్రభాకర్,వివేక్ వెంకట్ స్వామి అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి , ఎలక్షన్ రెడ్డి,మాజీ డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ లు,ఇతర ముఖ్య నేతలుపాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.గజ్వేల్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు,ఉపసర్పంచ్ లు,వార్డు సభ్యులకు అభినందనలు, శుభాకాంక్షలు.గజ్వేల్ గడ్డ మీద కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లుగా గెలిచి ప్రజా పాలన ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తీసుకుంటున్న.రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్,రాబోయే శాసన సభ,పార్లమెంట్ ఎన్నికల వరకు మీరే గ్రామాల్లో బలం.గతంలో సర్పంచ్ లకు అనేక ఇబ్బందులు ఉండేవిఇప్పుడు ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు,సన్న బియ్యం పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్,సన్న వడ్లు బోనస్ లాంటి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత సర్పంచ్ లది.ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట్ స్వామి గ్రామాలకు ప్రత్యేక ఫండ్ ద్వారా అభివృద్ధి చేసేలా గ్రామాల్లో ఉన్న సమస్యలపై నివేదిక ఇవ్వండి అవసరమైన చోట బస్సులు ఇస్తాం. సమస్యల పరిష్కారానికి మీ బలం తోడవుతుంది.ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలివచ్చే దారిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం కనబడింది అక్కడికి ఎవరు వెళ్ళడం లేదు,వచ్చే సారి కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉండాలి.ప్రజలు చెప్పే సమస్యలు పరిష్కారం దిశగా మేము అండగా ఉంటాం.సిద్దిపేట జిల్లాలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కి అండగా ఉంటూ మనోధైర్యాన్ని ఇస్తున్నాంకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ వారి సమస్యలు పరిష్కారం అయ్యేలా బాధ్యతగా వ్యవహరిస్తాం.మేము ఎన్ని చేసిన గ్రామాల్లో కనబడేది మీరు పార్టీ గౌరవాన్ని, ప్రభుత్వ గౌరవాన్ని కాపాడేలా మీరు ముందుండాలి.కాంగ్రెస్ శాసన సభ్యుడు లేని నియోజకవర్గల్లో ప్రత్యేక చొరవ తీసుకుని మీకు అండగా ఇంచార్జి మంత్రి ఉంటారు.ఓడిపోయిన వారిపై సానుభూతి ఉంటుంది వచ్చే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో మీరు గెలవాలి.ప్రజల విశ్వాసాలకు అనుగుణంగా మనం పని చేయాలిసర్పంచ్ లుగా గెలిచిన అందరికీ పార్టీ పక్షాన ప్రభుత్వం పక్షాన అభినందనలు శుభాకాంక్షలు.

## కాసుగంటి సుధాకర్ రావు హఠాన్మరణం కాసుగంటి మృతి పట్ల ఎమ్మెల్యే సంజయ్‌గ్భ్రాంతి

**జగిత్యాల :** భారతీయ నాగరికత విద్యా సమితి అధ్యక్షుడు,పారిశ్రామికవేత్త కాసుగంటి సుధాకర్ రావు(80) గత కొంతకాలంగా వృద్ధాప్యంతో పాటు అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి హైదరాబాదులోని ఆయన నివాసంలో మృతి చెందారు. ఎస్ ఆర్ ఎస్ పి లో ఇంజనీర్ గా ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి భారతీయ నాగరికత విద్యాసంస్థ పేరిట జిల్లా కేంద్రంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ తోపాటు శ్రీ వాణి సహకార జూనియర్ కళాశాలను స్థాపించారు.ఈ ప్రాంత రైతులకు దాదాపు 40 ఏళ్ల క్రితమే దిగుమతి వల్ల కలిగే వ్యయ భారం రైతులకు లేకుండా గోదావరి వ్యాలీ పరిశ్రమను ఏర్పాటు చేసి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గోదావరి అగ్రి ఎక్విప్మెంట్స్ ను అందించారు. అంతేకాకుండా సమాజ సేవలో కూడా తాను ముందుండి జగిత్యాలలో రోటరీ క్లబ్ ను ప్రారంభించి ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడమే కాకుండా ఎన్నో సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో తన వంతు సహాయ సహకారాలు అందించారు. ఈ ప్రాంత యువతకు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించిన కాసుగంటి సుధాకర్ రావు ఆకస్మిక మృతి పట్ల జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్గ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## ఈ నెల 30 న ముదిరాజ్ సర్పంచుల సన్మాన కార్యక్రమం

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 30న రవీంద్రభారతిలో జరగనున్న "ముదిరాజ్ సర్పంచుల సన్మాన కార్యక్రమం" పోస్టర్ను ఈ రోజు సిద్దిపేట జిల్లా కేంద్రం లో ప్రెస్ క్లబ్ లో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ హాజరవుతారని, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికైన ముదిరాజ్ సర్పంచులను గౌరవప్రదంగా సన్మానించడం ద్వారా సమాజంలో రాజకీయ చైతన్యాన్ని మరింత బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ తెలిపారు.అన్ని రాజకీయ పక్షాలకు అతీతంగా, సామాజిక ఐక్యతకు ప్రతీకగా ఈ సన్మాన సభ నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

# రణ్‌వీర్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్.. రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరిన ‘ధురంధర్’!



బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటించిన ‘ధురంధర్’ బాక్సాఫీస్ వద్ద చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. తాజాగా ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరి భారతీయ సినిమా రికార్డులను తిరగరాసింది. విడుదలైన కేవలం 21 రోజుల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 1006.7 కోట్ల (గ్రాస్) వసూళ్లను సాధించినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఇప్పటివరకు ఇండియాలో రూ. 789.18 కోట్ల గ్రాస్ (రూ. 633.5 కోట్ల నెట్) వసూళ్లు రాబట్టిన ఈ చిత్రం ఓవర్సీస్ మార్కెట్‌లో రూ. 217.5 కోట్ల మార్కును దాటి దూసుకుపోతోంది. దీంతో అత్యధిక వసూళ్లు సాధించిన మొదటి 10 భారతీయ చిత్రాల జాబితాలో ‘ధురంధర్’ 9వ స్థానంలో నిలిచింది. అలాగే రణబీర్ కపూర్ ‘యానిమల్’ రికార్డులను ఈ చిత్రం అధిగమించింది. ‘ఉరి’ వంటి సెన్సేషనల్ హిట్ ఇచ్చిన ఆదిత్య ధర్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. రణ్‌వీర్ సింగ్‌తో పాటు సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, మాధవన్ వంటి దిగ్గజ నటులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటించారు. 1999 కాందహార్ విమానం హైజాక్, 2001 పార్లమెంట్ దాడి వంటి యదార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కింది. మరోవైపు ఈ సినిమా సీక్వెల్ వచ్చే ఏడాది మార్చి 19న ఈద్ కానుకగా విడుదల కాబోతుంది. మొదటి భాగం కేవలం హిందీలోనే సంచలనం సృష్టించగా, రెండో భాగాన్ని తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో భారీగా విడుదల చేయనున్నారు.




## బాక్సాఫీస్ దగ్గర దుమ్మురేపుతున్న ‘ఛాంపియన్’ .. కెరీర్ బెస్ట్ ఓపెనింగ్స్‌తో రోషన్‌కి సాలిడ్ హిట్

యంగ్ హీరో రోషన్ మేక నటించిన తాజా చిత్రం ‘ఛాంపియన్’ థియేటర్లలో సూపర్ జోష్‌తో దూసుకెళ్తోంది. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా నిన్న ప్రేక్షకుల ముందుకు రాగా, ఫస్ట్ షో నుంచే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. దీంతో బాక్సాఫీస్ వద్ద ‘ఛాంపియన్’ కలెక్షన్స్ స్ట్రాంగ్‌గా నమోదు అవుతున్నాయి. ముఖ్యంగా రోషన్ కెరీర్‌లోనే ఈ సినిమాకు బెస్ట్ ఓపెనింగ్స్ రావడం విశేషంగా మారింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, కేవలం నైజాం ఏరియాలోనే రూ. 2 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఇక వరల్డ్ వైడ్ ఫస్ట్ డే కలెక్షన్స్ దాదాపు రూ. 4.5 కోట్ల గ్రాస్ వరకు చేరి అందరిని ఆశ్చర్యపరిచింది. రోషన్ గత చిత్రాలతో పోలిస్తే ఇదే అతడి కెరీర్‌లో అత్యధిక ఓపెనింగ్ రికార్డ్‌గా నిలిచింది. ఈ సినిమాకు స్వప్న సినిమాస్ వంటి పెద్ద బ్యానర్ సపోర్ట్, దర్శకుడు ప్రదీప్ అద్వైతం అందించిన పవర్‌ఫుల్ టేకింగ్ ప్రధాన బలాలుగా నిలిచాయి. అలాగే మలయాళ బ్యూటీ అనస్వరా రాజన్ నటనకు ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు లభిస్తున్నాయి. కథ, యాక్షన్ సీక్వెన్సులు, ఎమోషనల్ ఎలిమెంట్స్ సమతుల్యంగా ఉండటంతో సినిమా చూసినవాళ్లు బాగుందని చెప్పడం వల్ల వర్డ్ ఆఫ్ మౌత్ బలంగా స్ప్రెడ్ అవుతోంది. సోషల్ మీడియాలో కూడా ‘ఛాంపియన్’కు పాజిటివ్ బజ్ కొనసాగుతోంది. రివ్యూలు అనుకూలంగా రావడంతో టికెట్ బుకింగ్స్ వేగంగా పెరుగుతున్నాయి. ఈ ప్రభావంతో వీకెండ్ కలెక్షన్స్ మరింత పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సంగీత దర్శకుడు మిక్కీ జె మేయర్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకి మరింత ఎనర్జీని అందించగా, మురళీ శర్మ, సంతోష్ ప్రతాప్ వంటి నటుల పర్ఫార్మెన్స్‌లు కథకు అదనపు బలం చేకూర్చాయి. మొత్తం మీద ‘ఛాంపియన్’ సినిమా రోషన్ మేక కెరీర్‌లో ఒక కీలక మైలురాయిగా నిలుస్తూ, బాక్సాఫీస్ వద్ద జెట్ స్పీడ్‌లా దూసుకెళుతుంది. ఇదే జోష్ కొనసాగితే ఈ చిత్రం రోషన్‌కు సాలిడ్ హిట్‌గా నిలవడం ఖాయమని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.



# మెగా ఫోన్ పట్టిన హీరోయిన్.. వరుణ్‌తో సినిమా!

టాలీవుడ్ హీరోయిన్లలో మల్టీపుల్ టాలెంట్ ఉన్నవారు కుడా ఉన్నారు. నటించడమే కాదు సినిమాను తెరకెక్కించే ప్రతిభావంతులు కూడా తెలుగు పరిశ్రమలో ఉన్నారు. ఇప్పటికే విజయ నిర్మల, జీవితతో సహా పలువురు హీరోయిన్లు దర్శకులుగా మారి బ్లాక్ బస్టర్ హిట్స్ అందించారు. తాజాగా మరో హీరోయిన్ మెగా ఫోన్ పట్టింది. ఆమే షగ్న శ్రీ వేణున్. ప్రభుత్వ జూనియర్ కళాశాల సినిమాతో హీరోయిన్ మెప్పించిన షగ్న.. తాజాగా ఓ సినిమాకు దర్శకత్వం వహిస్తోంది. ఇందులో వరుణ్ సందేశ్ హీరోగా నటిస్తున్నాడు. ఎస్ 2ఎస్ సినిమాస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెంబర్ 2గా తెరకెక్కుతున్న ఈ మూవీ పోస్టర్‌ని తాజాగా రిలీజ్ చేశారు. పోస్టర్‌లో ఒక బ్లాక్ డ్రెస్ ధరించిన యువ జంట చేతిలో రోజా పూలతో ఉండటం, మరో యువకుడు ఈ జంటలోని యువతి చేయి పట్టుకుని కనిపిస్తుండటం ఆసక్తి కలిగిస్తోంది. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా మార్చిలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. త్వరలోనే ఈ సినిమా టైటిల్ ను మేకర్స్ అనౌన్స్ చేయబోతున్నారు. హార్ట్ టచింగ్ లవ్ స్టోరీగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో షగ్న శ్రీ వేణున్ హీరోయిన్‌గా కూడా నటిస్తుంది.

# ఆది సాయికుమార్ శంబాల.. తొలి రోజు ఎన్ని కోట్లంటే?



ఆది సాయికుమార్, అర్చనా అయ్యర్ జోడీగా నటించిన సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ శంబాల. యుగంధర్ ముని దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌లో రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మించారు. ఈ సినిమా అభిమానుల అంచనాల మధ్య క్రిస్మస్ కానుకగా 25న థియేటర్లలో విడుదలైంది. తొలి రోజే ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. ఈ సినిమా మొదటి రోజు కలెక్షన్ల పరంగా అదరగొట్టింది. బాక్సాఫీస్ వద్ద ఫస్ట్ డే రూ.3.3 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ హీరో ఆది సాయికుమార్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ సినిమాకు మరిన్ని థియేటర్స్ యాడ్ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ చిత్రంలో రవి వర్మ, మీసాల లక్ష్మణ్, స్వాసిక విజయ్, షీజు మీనన్, శివకార్తిక్ కీలక పాత్రల్లో నటించారు. ఈ మూవీకి శ్రీచరణ్ పాకాల సంగీతమందించారు.ఖ

# ఓటీటీలోకి మలయాళ మిస్టరీ థ్రిల్లర్ ‘ఎకో’.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.!

ఎ మలయాళ చిత్ర పరిశ్రమ నుంచి వచ్చే థ్రిల్లర్ సినిమాలకు తెలుగు ప్రేక్షకుల్లో విపరీతమైన క్రేజ్ ఉంటుందన్న విషయం తెలిసిందే. ఇప్పటికే పలు సినిమాలు ఓటీటీ వేదికగా వచ్చి అలరించాయి. అయితే గతేడాది ‘కిష్కింధ కాండం’ సినిమాతో అందరినీ ఆశ్చర్యపరిచిన దర్శకుడు దిన్జిత్ అయ్యతన్ నుంచి వచ్చిన మరో అద్భుత దృశ్యకావ్యం ఎకో అలపుజా జింఖానా సినిమాతో సూపర్ హిట్ అందుకున్న యువ నటుడు సందీప్ ప్రదీప్ చిత్రంలో ప్రధాన పాత్రలో నటించగా.. వినీత్, నరైన్ కీలక పాత్రల్లో మెరిశారు. నవంబర్ 21న థియేటర్లలో విడుదలై విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఈ చిత్రం, ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో సందడి చేసేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ఈ చిత్ర డిజిటల్ హక్కులను సొంతం చేసుకుంది. న్యూ ఇయర్ కానుకగా డిసెంబర్ 31 నుంచి ఈ సినిమా మలయాళంతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. కేరళ మరియు కర్ణాటక సరిహద్దులోని కాట్టుకున్ను అనే అటవీ ప్రాంతం నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. అడవిలోని రహస్యాలు, మనుషులు మరియు వన్యప్రాణుల మధ్య ఉండే సున్నితమైన, అంతుచిక్కని బంధం చుట్టూ దర్శకుడు ఈ మిస్టరీని తెరకెక్కించాడు.

